ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 09-10-2026 పేజీలు : 16

## ఫోన్ ఇవ్వనన్నందుకు కర్రలతో కొట్టి చంపేశారు!



- చేవెళ్ల కందవాడ డంపింగ్ యార్డులో దారుణం
- పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు

చేవెళ్ల, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర): కేవలం ఓ మొబైల్ ఫోన్ కోసం జరిగిన వివాదం నిండు ప్రాణాన్ని బలిగొన్నది. ఫోన్ పాస్‌వర్డ్ చెప్పలేదన్న ఆగ్రహంతో ఓ గుర్తుతెలియని వ్యక్తిని చెక్క కర్రలతో చితకబాది దారుణంగా హత్య చేసిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం రేపింది.

17 పేజీలో...

## మందమర్రి మోడల్ స్కూల్‌లో సీఎం అల్పాహార పథకం ప్రారంభం



- మందమర్రి మోడల్ స్కూల్‌లో సీఎం అల్పాహార పథకం ప్రారంభం
- విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో
- లక్ష్యాలను సాధించాలి: మంత్రి వివేక్ విద్యారంగానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- మోడల్ స్కూల్ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు

మందమర్రి, అక్టోబర్ 08: విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేసేందుకు ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గురువారం మందమర్రిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో లిలిసీఎం అల్పాహార పథకం'లిలిను మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించారు.

3 పేజీలో...

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



జన్నారం, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు జన్నా రం డివిజన్ ఇంధనపల్లి రేంజ్ అధికారి బాబా ఖా దర్ వలీ తెలిపారు. గురువారం రోజున ఆయన మాట్లాడుతూ మండలం లోని మొర్రిగూడ గ్రామ వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రా క్టర్ ను పట్టుకొని రేంజ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.టైగర్ జోన్ పరిధిలో అక్రమంగా ఇసుక ను తరలించడం చట్టరీత్యా నేరమని ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

- పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి
- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి

15 పేజీలో...

## విజన్ ఆంధ్ర కథనానికి స్పందన..

**- రాయవరం పాఠశాలలో పచ్చిపులుసుపై ఎంఈఓ వివరణ**

కుకునూరుపల్లి, అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని రాయవరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పై "విజన్ ఆంధ్ర"లో ప్రచిత్రమైన కథనానికి "మెనూకు పంగనామం" కథనానికి ఎంఈఓ బచ్చలి సత్తయ్య స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. గురువారం విజన్ ఆంధ్రలో ప్రచురితమైన కథనం తమ దృష్టికి వచ్చిందని అందులో పేర్కొన్న అంశాలపై పాఠశాల సిబ్బందితో వివరాలు తెలుసుకున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకుంటామని ఎంఈఓ బచ్చలి సత్తయ్య స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, మెనూ తప్పకుండా పాటించేలా సంబంధిత సిబ్బందికి సూచనలు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని పేర్కొన్నారు.

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

08 Oct 2026 - Page 7

epaper.visionandhra.in

### మెనూకు పంగనామం.!?

**- కలెక్టర్ ఆదేశాలున్న "డోంట్ కేర్ "..**

కుకునూరుపల్లి, అక్టోబర్ 07,విజన్ ఆంధ్ర : మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ హైమావతి ఎంతో కృషి చేస్తున్నప్పటికి మండల పరిధిలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తీరు మార్చుకోవడం లేదు. మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక పాఠశాలలో బుధవారం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించకపోవడం గమనార్హం. బుధవారం మెనూ ప్రకారం మిక్సిడ్ వెజిటబుల్ కర్రీ, గుడ్డు, పప్పు వడ్డీంచాలి.. కానీ పప్పు బదులు పచ్చి పులుసు పెట్టి మమా అనిపించే ప్రయత్నం చేశారు. ఈ విషయమై మండల విద్యాధికారిని ఫోన్ లో వివరణ అడిగే ప్రయత్నం చేయగ వారు అందుబాటులోకి రాలేదు.

## మొక్కజొన్న రైతులకు శాస్త్రీయ సస్యరక్షణపై శిక్షణ

14 పేజీలో...

## మత్తు పదార్థాల అరికట్టేందుకు క్షుణంగా తనిఖీ

చిన్న శంకరంపేట మండలం (విజన్ ఆంధ్ర )8:కేంద్రంలో డి.ఎస్.పి ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక ఎస్సై శివానందం అతని బృందం కలిసి తనిఖీ నిర్వహించారు.

17 పేజీలో...

## సీఈసీ జ్ఞానేశ కుమార్ రాజీనామా చేయాలి

- ఓటు చోరీ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి
- రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టులకు నిరసనగా మందమర్రిలో మంత్రి వివేక్ ధర్నా
- ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పోరాడాలి

2 పేజీలో...

## బిచ్కుందలో నూతన బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి

16 పేజీలో...



## అమ్మవారి మండప నిర్మాణానికి అంకురార్పణ

**- అవంతినగర్ ఈస్ట్ కాలనీలో కర్ర పూజతో ఉత్సవాలకు శ్రీకారం**

**- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్ష**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): దేవీ నవరాత్రి ఉత్సవాలకు అవంతినగర్ ఈస్ట్ కాలనీలో గురువారం శ్రీకారం చుట్టారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మండప నిర్మాణ పనులను కర్ర పూజతో ప్రారంభించారు. శ్రీ నిమ్మగడ్డ శంకర్ శర్మ గారి ఆశీస్సులతో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, నవధాన్యాలను మట్టిలో వేసి మండప నిర్మాణానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో సమస్త ప్రజానీకానికి శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కాలనీవాసులు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్నెం శ్రీదేవి, బిపేట అనితా రెడ్డి, పాతకోట జయమ్మ, ప్రభావతి, అన్నెం వందన రెడ్డి, ఎలంధర్ రెడ్డితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



### ముధోల్ గ్రామపంచాయతీలో 13వ వార్డులో

# డ్రైనేజీ శుభ్రత పనులు

### -ముధోల్ కార్యదర్శి అన్వర్ అలీ

ముధోల్ : అక్టోబర్ 08 : విజన్ ఆంధ్ర : ముధోల్ గ్రామపంచాయతీ పరిధిలోని 13వ వార్డులో డ్రైనేజీ కాలువల శుభ్రత పనులు చేపట్టారు. మురుగునీరు నిల్వ ఉండకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఈ పనులు నిర్వహిస్తున్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

**ముధోల్ గ్రామపంచాయతీలో ఇంటింటికీ చెత్త సేకరణ**

ముధోల్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని ముధోల్ కార్యదర్శి అన్వర్ అలీ సూచించారు.



## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

### పోలెపల్లిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 08(విజన్ ఆంధ్ర ) : తొర్రూరు రూరల్: సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) తొర్రూరు బ్రాంచ్ మేనేజర్ డి.కమలహాసన్ సూచించారు. తొర్రూరు మండలం పోలెపల్లి గ్రామంలో సర్పంచ్ పయ్యావుల కళావతి ఆధ్వర్యంలో బీఓఐ అధికారులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ డి.కమలహాసన్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్, వాట్సాప్ సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, పిన్, ఓటీపీ వంటి సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాలపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో బీఓఐ తొర్రూరు బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ బి.బాలాజీ, జి.రవితేజ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: మంత్రి వివేక్

**ఓటు చోరీ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి**

**రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టులకు నిరసనగా మందమర్రిలో మంత్రి వివేక్ ధర్నా ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పోరాడాలి**

మందమర్రి, అక్టోబర్ 08: ఓటర్ల జాబితాల్లో అవకతవకలు, ఓట్ల తొలగింపుపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ప్రతిపక్ష ఎంపీల అరెస్టులను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనల్లో భాగంగా గురువారం మందమర్రిలో మంత్రి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ప్రతిపక్ష ఎంపీల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఓటర్ల జాబితాల్లో అక్రమాలు, ఓట్ల తొలగింపుపై రాహుల్ గాంధీ గత రెండేళ్లుగా ప్రశ్నలు లేవనెత్తుతున్నారని చెప్పారు.

ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా నుంచి ఒక్క అర్హుడి పేరు కూడా అన్యాయంగా తొలగించకూడదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓట్ల తొలగింపు కారణంగానే బీజేపీ విజయం సాధించిందని తాను భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలపై కాంగ్రెస్ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపు ద్వారా రాజకీయ ప్రయోజనం పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

రాబోయే ఎన్నికలకు ఓటర్ల జాబితాలను పూర్తి పారదర్శకతతో రూపొందించాలని, ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించకుండా ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని మంత్రి కోరారు.

ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులు సమిష్టిగా నిర్ణయాలు తీసుకునే విధానం ఉండాలని వివేక్ అభిప్రాయపడ్డారు. ఒకరి నిర్ణయంతో ఎన్నికల సంఘం వ్యవహరించకూడదన్నారు. జ్ఞానేశ్ కుమార్ తోటి ఎన్నికల కమిషనర్లతో సంప్రదించకుండా నిర్ణయాలు తీసుకున్నారనే అంశాలపై సుప్రీంకోర్టు వివరణ కోరిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు చట్టప్రకారం




ఉండాలని కోర్టు స్పష్టం చేసిన అంశాన్ని గుర్తుచేశారు.

బెంగళూరులో ఒకే చిరునామాలో పెద్ద సంఖ్యలో ఓటర్లు నమోదైనట్లు రాహుల్ గాంధీ గతంలో వెల్లడించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ఒకే చిరునామాలో సుమారు 80 మంది ఓటర్ల వివరాలను బయటపెట్టారని, ఓటర్ల జాబితాల్లో అవకతవకలకు సంబంధించిన పత్రాలు, వివరాలను రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో ప్రజల ముందుంచారని తెలిపారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను దేశ ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్ల తొలగింపుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని మంత్రి అన్నారు. 14 కోట్ల మంది ఓటర్ల పేర్ల తొలగింపు ప్రజాస్వామ్య హక్కులపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, మాజీ ఎన్నికల అధికారులు సహా పలువురు ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సంఘంపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.

"దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగం చేశారు. ప్రజల కోసం పోరాటం చేయడం, దేశం కోసం త్యాగాలు చేయడం గాంధీ కుటుంబానికి కొత్త కాదు. అదే సంప్రదాయాన్ని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కొనసాగిస్తున్నారు" అని మంత్రి అన్నారు. ప్రజల హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉంటారని తెలిపారు.

ఎన్నికల సంఘంతో పాటు సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని మంత్రి ఆరోపించారు. రాజ్యాంగబద్ధ సంస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం రాజ్యాంగ, దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, అన్ని సంస్థల స్వతంత్రతను కాపాడాలని కోరారు.

ప్రతిపక్ష ఎంపీలను నిరసనల్లో పాల్గొన్నందుకు అదుపులోకి తీసుకోవడాన్ని కూడా మంత్రి తప్పుబట్టారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశాన్ని మాత్రమే ప్రస్తావిస్తూ, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ఇతర రాష్ట్రాల్లో ప్రతిపక్ష ఎంపీలపై జరుగుతున్న పరిణామాలను బీజేపీ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

ఢిల్లీలో రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న ఆందోళనల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు తెలంగాణకు చెందిన ఎంపీలు పాల్గొంటున్నారని మంత్రి తెలిపారు. ఎంపీ వంశీకృష్ణ కూడా రాహుల్ గాంధీతో కలిసి నిరసనలో పాల్గొంటున్నారని, గత ఆందోళనల్లో పోలీసుల లాఠీచార్జిలో గాయపడినప్పటికీ పోరాటాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

"రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి కాంగ్రెస్ కార్యకర్తల తరఫున భరోసా ఇస్తున్నాం. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు మీ వెంట ఉన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తాం" అని మంత్రి వివేక్ అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా ముధోల్‌లో బ్లాక్ డే

ముధోల్ : అక్టోబర్ 08 : విజన్ ఆంధ్ర ఏఐసీసీ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ముధోల్ మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా బ్లాక్ డేగా ప్రకటించి కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాపే వార్ కిష్టయ్య, మాజీ జెడ్పీటీసీ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన యాదవ్, జిల్లా కార్యదర్శి బషీర్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి విఠల్ కంబ్లె, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు విశ్వంభర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్, అశోక్, అనిల్, గంగ శేఖర్, వాజిద్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత...

కుకునూరుపల్లి, అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని మెదినీపూర్ గ్రామానికి చెందిన పిప్మ కిషన్ ఆరోగ్యం బాగాలేక గత కొద్దిరోజులుగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మోడీ -జనసేవ ఫౌండేషన్ వారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

బోథ్: అక్టోబర్ 8. విజన్ ఆంధ్ర. వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పవర్ ఈశ్వర్ అన్నారు. అటవీ ప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అటవీ ప్రాణి సంరక్షణ సప్తాహ కార్యక్రమాన్ని గురువారం బోథ్ లోని వాగ్దేవి డిగ్రీ కళాశాల కళాశాలలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎఫ్‌బీఓ పవర్ ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై, అటవీ సంపద, వన్యప్రాణుల ప్రాధాన్యత, వాటి సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత గురించి విద్యార్థులకు వివరించారు. వన్యప్రాణులను వేటాడకుండా, వాటి ఆవాసాలను కాపాడుతూ పర్యావరణ సమతుల్యతను పరిరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఈ. రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రకృతి మరియు వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులు అవగాహన పెంచుకొని,



సమాజంలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు ప్రకృతి సంరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సభ్యులు కే. పోశెట్టి, అధ్యాపకులు వాలంటీర్లు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త మాసం అనిల్‌కి ఆత్మీయ సన్మానం

బోథ్. అక్టోబర్ 8. విజన్ ఆంధ్ర: బోథ్ మండల కేంద్రంకు చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ ఇటీవల జరిగిన ఆదిలాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలో బోథ్ నుండి ఎన్నికల బరిలో నిలబడి భారీ మెజార్టీ తో గెలిచి రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ గా ఎన్నిక అయినందుకు బోథ్ కేదార్నాథ్ శివాలయం కమిటీ సభ్యులు గురువారం మాసం అనిల్ కు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాలిక్ రమేష్ మాట్లాడుతూ మాసం అనిల్ తన మాతృ మూర్తి పేరు మీద సొసైటీ ఏర్పాటు చేసి ఎన్నో సేవలు చేస్తూ అందరికీ అందుబాటులో ఉండడం అభినందనీయమని అన్నారు. రెడ్ క్రాస్ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలవడం బోథ్ కి గర్వకారణం అని తెలిపారు. ఇలాగే నిరంతర సమాజ సేవలు చేయాలని తెలిపారు. మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ విజయం కి సహరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని ఈ గెలుపు తో మరింత సేవ చేసే అదృష్టం



దొరికిందని ఎవరికి రక్తం అవసరమే ఉన్న మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో ఏదైనా చికిత్స కావాలన్న ముందు ఉండి సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేదారనాథ్ ఆలయ కమిటీ సభ్యులు జయనూర్ నారాయణ, బొడ్డు మల్లేష్, తుమ్ గంగయ్య,చంపత్ పాటిల్, ఆడెపు నరేష్, వికాస్, నరేంశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మోడల్ స్కూల్‌లో సీఎం అల్పాహార పథకం ప్రారంభం

## మందమర్రి మోడల్ స్కూల్‌లో సీఎం అల్పాహార పథకం ప్రారంభం
## విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి: మంత్రి వివేక్
## విద్యారంగానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
## మోడల్ స్కూల్ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు

మందమర్రి, అక్టోబర్ 08: విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేసేందుకు ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గురువారం మందమర్రిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో లిలిసీఎం అల్పాహార పథకం'లిలిను మంత్రి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించారు.

2009--14 మధ్య పెద్దపల్లి ఎంపీగా ఉన్న సమయంలో కేంద్ర నిధులతో మందమర్రి ప్రాంతంలో తెలంగాణ మోడల్ స్కూల్‌ను మంజూరు చేయించి ప్రారంభించినట్లు మంత్రి వివేక్ గుర్తుచేశారు. అప్పట్లో 250 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల ప్రస్తుతం 805 మంది విద్యార్థులతో కొనసాగుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల 40 మందికి పైగా విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. పాఠశాల ఆధునీకరణ, మౌలిక వసతుల అభివృద్ధికి ఇప్పటికే రూ.10 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన బెంచీలు, క్రీడా మైదానాలు, ఇతర అవసరమైన సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. మందమర్రి మోడల్ స్కూల్‌ను రాష్ట్రంలోని అత్యుత్తమ పాఠశాలల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే తన ఆకాంక్ష అని అన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణే బలమైన పునాది

తన విద్యార్థి జీవితాన్ని గుర్తుచేసుకున్న మంత్రి వివేక్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. తాను పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నానని, అక్కడ నేర్చుకున్న క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వం తన జీవితంలో ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. మెడిసిన్ పూర్తి చేయడం, పారిశ్రామికవేత్తగా ఎదగడం, అనంతరం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేయడం వెనుక చిన్ననాటి క్రమశిక్షణ ఎంతో దోహదపడిందన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు అలవర్చుకుని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.

"ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా ఎదగాలి. కష్టపడే వారికి అవకాశాలు తప్పకుండా వస్తాయి" అని మంత్రి అన్నారు.

20 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం అల్పాహార పథకం విద్యార్థుల ఆరోగ్యం, విద్యపై సానుకూల ప్రభావం చూపుతుందని మంత్రి వివేక్ తెలిపారు.

విద్యార్థులు ఆకలితో తరగతులకు హాజరుకాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో, ఏకాగ్రతతో చదువుకునేలా పౌష్టికాహారం అందించడమే పథకం లక్ష్యమన్నారు. హరేకృష్ణ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ప్రతిరోజూ వేడివేడిగా, పరిశుభ్రమైన వాతావరణంలో అల్పాహారం, పాలు అందిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. కోటపల్లి మండలంలోనూ శుక్రవారం నుంచి పథకం ప్రారంభమవుతుందని మంత్రి వెల్లడించారు.

విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు 10,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు, చెన్నూరు నియోజకవర్గంలోని సోమన్‌పల్లిలో రూ.200 కోట్ల వ్యయంతో 2,500 మంది విద్యార్థుల సామర్థ్యంతో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందులో విద్యార్థులకు ఆధునిక హాస్టల్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యను కొనసాగించలేని విద్యార్థులకు కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ) ద్వారా సాంకేతిక నైపుణ్యాలు, విదేశీ భాషల్లో శిక్షణ, స్టైఫండ్‌తో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని చెప్పారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

జన్నారం,అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండల కేంద్రంలోని ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున ముందస్తు బతుకమ్మ సంబ రాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ముందస్తు బతుకమ్మ సంబరాలలో విద్యార్థినులు రంగురంగు ల పూలతో తయారుచేసి తీసుకొచ్చిన బతుకమ్మ లను ఒక దగ్గర చేర్చి బతుకమ్మ ప్రాముఖ్యతను తెలుపుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేశా రు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ముత్యం సతీష్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల సంప్రదాయ పండుగ బతుకమ్మ పండుగ అని వివిధ రకాల పూలతో బతుకమ్మను తయారుచేసి పూ జించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాప బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా ఎదిగిన చేబర్తి యాదగిరి



దౌల్తాబాద్,అక్టోబర్ 8(విజన్ ఆంధ్ర): మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా సాగుతున్న ఉద్యమంలో చేబర్తి యాదగిరి కీలకంగా పనిచేశారని పలువురు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, మేధావులను ఏకం చేస్తూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఆయన మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వహించి అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. ప్రస్తుతం మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా యాదగిరిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా 'గుగ్గిలం' కవితా సంకలనాన్ని బహూకరించారు. కార్యక్రమంలో మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు ఈదన్నగారి సింహాచలం,అంజయ్య, శ్రీధర్,కనకరాజు,అమృత్ బండారి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ఎంపీడీవోను నిలదీసిన కాంగ్రెస్ నేతలు

**–కాంగ్రెస్ సర్పంచ్‌లు ప్రతిపాదించిన దరఖాస్తులను ఎందుకు ముందుకు పంపడం లేదని ప్రశ్న**



తానూర్ : అక్టోబర్ 8 : విజన్ ఆంధ్ర తానూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, దరఖాస్తుల ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీవో శ్రీధర్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు ప్రతిపాదించిన అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను ఎందుకు ముందుకు పంపడం లేదని నిలదీశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుండలిక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో అర్హులైన పేద కుటుంబాల దరఖాస్తులను కార్యాలయ స్థాయిలో పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలను పరిశీలించి, దరఖాస్తులను వెంటనే ఉన్నతాధికారులకు పంపించాలని కోరారు.గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్‌లు ప్రతిపాదించిన అర్హులైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.
అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిశీలన, మంజూరు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## నెల్లుట్ల గౌడ సంఘం నూతన కార్యకవర్గం ఎన్నిక



లింగాల గణపురం అక్టోబర్ 8 విజన్ ఆంధ్ర జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో నూతన గౌడ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని గౌడ సంఘం కమ్యూనిటీ భవనం ప్రాంగణంలో కులబాంధవుల సమక్షంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించారు.
సంఘం అభివృద్ధి, కులబాంధవుల ఐక్యత, సంక్షేమం కోసం కృషి చేసేలా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.
నూతన కార్యవర్గం:
అధ్యక్షులు: కొయ్యడ రామచెట్టయ్య
ఉపాధ్యక్షులు: బత్తిని వేణు
కార్యదర్శి: కుర్రేముల లక్ష్మీనారాయణ
డైరెక్టర్లు:
కొయ్యడ చంద్రం, వేముల వెంకన్న, అంబాల సత్యనారాయణ, గణగణ సత్యనారాయణ, కోతి కృష్ణ, రాగుల ఉప్పలయ్య, కొయ్యడ చంద్రయ్య, బొమ్మర సంపత్.
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లకు గౌడ సంఘం కులబాంధవులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో గౌడ సంఘం మరింత బలోపేతమై, కులబాంధవుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.7,635 కోట్ల భారం వద్దు!

**- విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలి**

**- కరెంట్ కోతలు నివారించి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి**

**- ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి గాదగోని రవి**

మేడ్చల్ జిల్లా,అక్టోబర్ 08(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై రూ.7,635 కోట్ల అదనపు భారం మోపేందుకు డిస్కంలు చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తిరస్కరించాలని ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన వారిపై మరింత ఆర్థిక భారాన్ని మోపుతుందని ఆయన విమర్శించారు. విద్యుత్ కోతలను నివారించి రైతులకు, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు.నవంబర్ 2026 నుంచి యూనిట్‌కు 30 పైసలు, డిసెంబర్ నుంచి యూనిట్‌కు 50 పైసల చొప్పున చార్జీలు పెంచాలన్న ప్రతిపాదనలు ఏ మేరకు సమంజసమని గాదగోని రవి ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా రైతులు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, మహిళలు, గ్రామీణ కూలీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు, వైద్యం, విద్య ఖర్చులు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తున్న సమయంలో విద్యుత్ చార్జీల పెంపు 'మూలిగే నక్కపై తాటిపండు పడిన చందం'గా మారుతుందని పేర్కొన్నారు.
రైతుల పంటలను కాపాడాలి
ఒకవైపు కరువు పరిస్థితులు, మరోవైపు విద్యుత్ కోతల కారణంగా సాగులో ఉన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని రవి అన్నారు. బావుల్లో నీరు ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.
విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించొద్దు
విద్యుత్ రంగాన్ని క్రమంగా ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని గాదగోని రవి ఆరోపించారు. విద్యుత్ రంగంలో సంస్థల అసమర్థత, ఆర్థిక భారాలను సామాన్య వినియోగదారులపై మోపడం సరైన విధానం కాదన్నారు. గతంలో విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు.
ప్రభుత్వ శాఖల బకాయిలు వసూలు చేయాలి
విద్యుత్ సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు ముందుగా ప్రభుత్వ శాఖల వద్ద పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా నీటిపారుదల శాఖ వద్ద ఉన్నట్లు పేర్కొంటున్న రూ.29 వేల కోట్ల బకాయిలను వసూలు చేయాలని సూచించారు. ప్రభుత్వ శాఖల నుంచి బకాయిలు రాబట్టకుండా సామాన్య వినియోగదారులపై అదనపు చార్జీల భారం మోపడం సరికాదన్నారు.ట్రూ అప్ చార్జీల పెంపు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తిరస్కరించాలని, విద్యుత్ కోతలను నివారించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని గాదగోని రవి డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, వివిధ వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ప్రతిఘటన ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# తిప్పారం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



కుకునూరుపల్లి, అక్టోబర్ 08,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని తిప్పారం గ్రామానికి నూతన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా బుర్ర నవీన్ గౌడ్ ను నియామకం చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందూరి ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్దులు కావాలని ఐలయ్య పిలుపునిచ్చారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి పేద ప్రజల హృదయాలలో స్థానం సంపాదిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన్న పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ నర్సింహా చారి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కర్రోళ్ల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు కోగూరి కిష్టారెడ్డి, గడ్డం యాదగిరి, బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్ మాన్ సంచార వైద్య బృందంచే గిరిజన గ్రామాలలో వైద్య శిబిరం

జన్నారం, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : పీఎం జన్ మాన్ సంచార వైద్య బృందం గిరిజన గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అత్యంత వెనుక బడిన గిరిజన తెగల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రారంభించిన ప్రధానమంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకంలో భాగంగా బుధవారం రోజున జన్నారం మండలం లోని కొత్తపేట, రాయకుంట గిరిజన గ్రామాలలో సంచార వైద్యం బృందం వైద్యులు డాక్టర్ ఆదిత్య బాబు ఆధ్వర్యంలో గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజనులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరి శుభ్రత వర్షాకాలంలో వచ్చే వ్యాధులు , పోషకాహా రం లోపం వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంచార వైద్య బృం దం ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో

## జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

జన్నారం, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : కేంద్ర ఎన్ని కల అధికారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు డిమాండ్ చేస్తూ బుధవారం రోజున మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పా ర్టీ మండల అధ్యక్షుడు నందు నాయక్ మాట్లాడు తూ బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసె విధంగా వ్యవహరి స్తుందని సర్ పేరుతో ఓట్లను తొలగిస్తూ ఓట్ చోరీకి పాల్పడుతున్నదన్నారని ఆరోపించారు. అదేవిధం గా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీల తోపాటు పలువురు ఎంపీలను దౌర్జన్యం గా అరెస్ట్ చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ ఫసిఉల్లా ,డీ సీసీ ప్రధాన కార్యదర్శి ఇసాక్, పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, హేమంత్ చారి, సోహెల్ షా, దాసరి గణేష్, జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు రియ జోద్దీన్, మామిడిపెల్లి ఇందయ్య, సర్పంచ్ల ఫో రం అధ్యక్షులు కుదిరె



వెంకన్న, కరుణాకర్, ము త్యం రాజన్న, ముత్యం సతీష్, నాణేశ్వర్, షాకిర్ అలీ,సి నీయర్ నాయకులు దూమల్ల రమేష్ ,పాత బాల రాజు, ఆరే శిరీష్ కుమార్,దూమల్ల ప్రవీణ్, ఇమ్రాన్, బొంతల లక్ష్మణ్, శంకర్ గౌడ్, తాళ్లపల్లి రాజేశ్వర్, గోవింద్ నాయక్, వాసాల భాస్కర్ తది తరులు పాల్గొన్నారు

# తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల వినతిపత్రం

## ఎన్నికల అధికారి రాజీనామా చేయాలని డిమాండ్

తానూర్ : అక్టోబర్ 08 : విజన్ ఆంధ్ర : ఓటర్ల జాబితాలో ఓట్ల గల్లంతుపై సమగ్ర విచారణ చేపట్టాలని, ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తానూర్ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం తహసీల్దార్ మహేంద్రనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భోస్లే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు ఈ వినతిపత్రం సమర్పించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఓటర్ల జాబితాలో ఓట్ల గల్లంతు అంశంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల తొలగింపు లేదా గల్లంతుపై వచ్చిన ఫిర్యాదులను పారదర్శకంగా పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశాలపై ప్రజల్లో



నెలకొన్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుండలిక్, చంద్రకాంత్ యాదవ్, గోవిందరావు పటేల్, సిహెచ్ లక్ష్మణ్, సాయినాథ్, పోశెట్టి, మౌలాఖాన్, సర్పంచ్ మారుతితో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీ–సర్వే పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

బెల్లంపల్లి అక్టోబర్ 8 విజన్ ఆంధ్ర :జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను తహసిల్దార్ కృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో రీ–సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రీ–సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. పనులను మరింత వేగవంతంగా, నిబంధనల ప్రకారం, ఖచ్చితత్వంతో పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవసరమైన



సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రీ–సర్వే కార్యక్రమానికి గ్రామ రైతులు సహకరిస్తున్నారని, ఇదే విధంగా అధికారులు, సిబ్బందికి సహకరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సర్వేయర్ వసంతరావ్, జి.పి.ఓ. శివకుమార్, చైన్ మెన్ రమేష్, మాజీ ఎంపీటీసీ మహేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సమైక్య భవనం నిర్మాణానికి భూమిపూజ

బోథ్. అక్టోబర్ 8. విజన్ ఆంధ్ర : బోథ్ పట్టణంలోని పోచమ్మ గల్లీలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమైక్య భవన నిర్మాణానికి గురువారం బోథ్ గ్రామ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ--మహేందర్, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, ఉప సర్పంచ్ పీ. విజయ రెడ్డి లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం నిర్మాణం ద్వారా మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగు భోజన్న, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మేరుగు నర్సింహాదాస్, వార్డు సభ్యులు బిట్లింగ్ గిరీష్, కర్పె శ్రీనివాస్, కట్ట భూమేష్తో పాటు మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి..

## –కొండు బానేష్



బెల్లంపల్లి అక్టోబర్ 8 విజన్ ఆంధ్ర : .బతుకమ్మ పండుగను పురస్కరించుకుని తాండూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి కొండు బానేష్ కోరారు. గ్రామాల్లో పనిచేయని వీధిదీపాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పండుగ సందర్భంగా రాత్రివేళల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగినంత వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రజలు సంతోషంగా, సురక్షితంగా పండుగ జరుపుకునేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని బానేష్ కోరారు.

# పెద్దమల్లారెడ్డి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహారం పైన అవగాహన సదస్సు..

భిక్కనూరు, అక్టోబర్ 8 ( విజన్ ఆంధ్ర ) భిక్కనూరు మండలంలోని అంగన్వాడీ పాఠశాలలో గురువారం పౌష్టిక ఆహారంపైన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు పౌష్టిక ఆహారం ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి సాయిగౌడ్, వార్డు సభ్యుడు ఈర సాహితీస్వామి,పాల్గొని పౌష్టిక ఆహారం ప్రాముఖ్యతను వివరించారు.అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం,ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్యామల, సబితా, జయ, జ్యోతి, రాజమణి పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పౌష్టిక ఆహారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# మున్సిపల్ సాధారణ సమావేశంలో వివిధ సమస్యలపై నిలదీసిన కౌన్సిలర్లు




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం రోజున మున్సిపల్ చైర్ పర్సన్ ధండిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లు పారిశుద్ధ్య కార్మికులకు కొనుగోలు చేసిన నిత్యవసర వస్తువులను ఏజెండాలో తీర్మానం లేకుండా ముందే ఇలా కొనుగోలు చేస్తారని, అవి కూడా నాణ్యతలేని వస్తువులే కొనుగోలు చేశారని ప్రశ్నించారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 85వేల రూపాయలు ఖర్చులు చూపించడంపై, ప్రజలు పన్నులరూపంలో కట్టిన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కౌన్సిలర్లు తప్పుపట్టారు.మంచినీటి పైప్ లైన్ రిపేర్లకు ఇతర ఖర్చులకు డిపిఆర్ లేకుండానే ఎలా కేటాయిస్తారని అధికారులను అడిగారు. వార్డులలో సిసి రోడ్ల పనులు ఎప్పుడు మొదలుపెడతారు తెలపాలని అలాగే పట్టణంలో కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయని అధికారులు పట్టించుకోవడంలేదని నిలదీశారు. కమిషనర్ మల్లికార్జున గౌడ్ స్పందిస్తు ప్రతి సమస్యను పరిష్కరిస్తామని కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ప్రజలతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.సమావేశంలో 17 అంశాలను తీర్మానాలు చేశారని వాటి వివరాలు ప్రజలకు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ కౌన్సిలర్లు చెన్నవేణి అనూష,ఆకుల రంజిత,బూరుగు లత,బత్తుల స్వరూప, సావుల మంజుల పూదరి వరప్రసాద్, బొల్లి శ్రీనివాస్,పిల్లి తిరుపతి, కేశవేణి రమేష్,గాదెపాక రవీందర్,బోలిశెట్టి రాజు,,శోభన్, కో ఆప్షన్ మెంబర్స్ భూక్య సరోజన ఉన్న లావణ్య ఎండి హసన్ , ఖాత గ్లోరీనా,తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము దేవాలయాలది,ప్రచారం రాష్ట్ర ప్రభుత్వానిది

**- అభివృద్ధి పేరుతో దేవాలయాల ఖజానాకు గండి**

**- బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొత్తకొండ, పొట్లపల్లి, హుస్నాబాద్ లో గల ఆలయాల్లోభక్తులు, దాతల విరాళాల రూపంలో ఇచ్చిన సొమ్మును ప్రభుత్వ నిధులుగా చెప్పుకోవడం సిగ్గుచేటని రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కేవలం పరిపాలన అనుమతులను ఇచ్చి ప్రభుత్వ నిధులు మంజూరి చేసినట్లు ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి 3.80 కోట్లు,పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయానికి 1.5 కోట్లు, హుస్నాబాద్ లోని రేణుక ఎల్లమ్మ దేవస్థానం అభివృద్ధికి 85 లక్షలు నిధులు మంజూరు చేసినట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వరిధిలోగల పై మూడు దేవాలయాల బ్యాంక్ అకౌంట్లో గల ఫిక్స్ డిపాజిట్ రిసిప్ట్ లలో ఉన్న రూపాయలు దేవాలయాలకు సంబంధించిన డబ్బులేనన్నారు.అందులో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఒక్క పైసా కూడా ఉండదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి ఒక్క రూపాయి కూడా ఈ దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదని,అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు భక్తులు, దాతల విరాళాలను వాడుకోవడానికి, అనుమతి మాత్రమే ఇచ్చి నిధులు మంజూరు చేసినట్టుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.అసత్యాలతో ప్రజలకు పొన్నం ప్రభాకర్ ఏదో చేస్తున్నాడని భ్రమలు కల్పించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద విద్యుత్ సమస్యలపై రైతుల ధర్నా రాస్తారోక

విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండలం దౌల్తాబాద్ అంబేద్కర్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద రైతులు విద్యుత్ సమస్యలపై ఆందోళన కు దిగారు భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా రైతులు పెద్ద సంఖ్యలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘం రైతులు మాట్లాడుతూ ప్రస్తుత విద్యుత్ సరఫరాలు తరచూ అంతరాయాలు ఏర్పడడంతో పాటు ఓల్టేజ్ సమస్య కూడా తీవ్రంగా ఉంటుందని వారు ఆరోపించారు దీంతో బోరు మోటార్లు సైతం కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మోటార్లు మరమ్మతులకు గురి కావడం కొత్త మోటార్లు ఏర్పాటు చేసుకోవాల్సి రావడంతో ఆర్థిక భారం పడుతుందని మరోవైపు వరి పొట్ట దశకు చేరుకున్న వారి పంటకు సకాలంలో నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే ఎకరాకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేశామని వారు అన్నారు విద్యుత్తు సమయానికి అందకపోవడంతో పంటలు దెబ్బతింటే తమ పరిస్థితి ఏంటి అని వారు అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ కొరత లేకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు ఈ





కార్యక్రమంలో హత్నూర మండల పలు గ్రామాల భారతీయ కిసాన్ రైతులు పాల్గొన్నారు

## భవనం కూల్చివేతతో తీవ్ర ఆస్తి నష్టం ఆస్తిని కాపాడుకోవడానికి ఎన్ఎస్ఆర్ హోటల్‌లో ఎమ్మెల్యేను కలిశాను.. ఎలాంటి బ్యాగులు అప్పగించలేదు : కన్నం యుగదీశ్వర్



భూపాలపల్లి అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర )అబేద్కర్ సెంటర్ జంక్షన్ అభివృద్ధిలో భాగంగా ముక్తేశ్వర లాడ్జికి చెందిన రెండంతస్తుల్లోని 12 గదులను కూల్చివేయడంతో తీవ్ర ఆస్తి నష్టం జరిగిందని 4వ వార్డు కౌన్సిలర్, లాడ్జి యజమాని కన్నం యుగదీశ్వర్ తెలిపారు. తన భవనం కూల్చివేతకు సంబంధించి తనపై వస్తున్న ఆరోపణలు వాస్తవం అని స్పష్టం చేశారు. భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 1988లో పట్టా భూమిని కొనుగోలు చేశానని, 1993లో సింగరేణి తన భూమిని ఆక్రమించుకుందని తెలిపారు. అంబేద్కర్ సెంటర్‌లోని 22 గుంటల పట్టా భూమికి సంబంధించి నష్టపరిహారం కోసం హైకోర్టు, జిల్లా కోర్టుల్లో న్యాయపోరాటం చేస్తున్నట్లు చెప్పారు. సింగరేణి జమ చేసిన నష్టపరిహారం మొత్తాన్ని తాను ఇప్పటివరకు తీసుకోలేదని తెలిపారు. 2004లో అప్పటి భూపాలపల్లి గ్రామపంచాయతీ నుంచి అనుమతులు తీసుకుని భవనం నిర్మించుకున్నానని, అప్పటి నుంచి ఆస్తి పన్ను చెల్లిస్తున్నానని వివరించారు.

అభివృద్ధికి పూర్తి సహకారం

భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతినిధిగా తన పూర్తి సహకారం ఉంటుందని యుగదీశ్వర్ తెలిపారు. తనకు జరుగుతున్న ఆస్తి నష్టాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లేందుకు మాజీ జిల్లా అధ్యక్షుడు పాపయ్యతో కలిసి ఎమ్మెల్యేను కలిసినట్లు చెప్పారు. ఆ సమయం లేకపోవడంతో ఎన్ఎస్ఆర్ హోటల్‌లో ఎమ్మెల్యేతో మాట్లాడిన మాట వాస్తవమేనని, అయితే ఎమ్మెల్యేకు ఎలాంటి డబ్బులు లేదా బ్యాగులు అప్పగించలేదని స్పష్టం చేశారు. నాపై వస్తున్నా ఆరోపణలు నేను కండిస్తున్న పట్టణ అభివృద్ధి కోసం స్వయంగా తన భవనాన్ని తానే కూల్చుకుంటున్నానని, ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం తనకు లేదన్నారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. తనకు జరిగిన ఆస్తి నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని సింగరేణి నుండి నష్టపరిహారం ఇప్పించేలా ఎమ్మెల్యే, అధికారులు సహకరించాలని కోరారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాల్లో కళాశాల ప్రాంగణం సందడి

## సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినుల సందడి



బైంసా : అక్టోబర్ 08 : విజన్ ఆంధ్ర. బైంసాలోని జీఆర్పీ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. మహిళా సాధికారత విభాగం, సాంస్కృతిక విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థిని, ప్రస్తుత బైంసా మున్సిపల్ చైర్‌పర్సన్ తూమొల్ల దత్తాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పూల ప్రాధాన్యతను వివరిస్తూ, పండుగలోని మంచి విలువలను స్వీకరించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

కౌన్సిలర్ రాధిక, తాలోడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రణాళిక, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నాగేష్, ప్రధాన కార్యదర్శి మనోజ్ పాపిన్వార్ విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. దీంతో కళాశాల ప్రాంగణం బతుకమ్మ పాటలు, పూల పరిమళంతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

కార్యక్రమంలో డాక్టర్ కె. రఘునాథ్, డాక్టర్ భీమారావు, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ యు. రవికుమార్, డాక్టర్ శంకర్, డాక్టర్ సంతోష్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ నహేదా తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని నిర్వాహకులు తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు సీఓఈ విద్యార్థి ఎంపిక




బెల్లంపల్లి అక్టోబర్ 8 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న ముడిమడుగుల హర్షిత్ అండర్--19 రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ అకిడి విజయసాగర్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ అండర్--19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బి.బాబురావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 9 నుంచి 11 వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం రంగారెడ్డిగూడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ప్రిన్సిపాల్ విజయసాగర్ ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, ఉపాధ్యాయ బృందం హర్షిత్‌ను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్,

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ - ఇండియా కూటమి పాదయాత్ర

భూపాలపల్లి అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర ) ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాకు సంబంధించిన ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8లో తీసుకొచ్చిన మార్పులను తక్షణమే సవరించాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్), టీజేఎస్ తదితర ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రగా తరలివచ్చారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని అన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా ఎన్నికల వ్యవస్థ పనిచేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు, తొలగింపుల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8కు సంబంధించిన మార్పులపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు.

## జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం



ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌అయిత ప్రకాష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని అన్నారు. అర్హులైన ఒక్కరి ఓటు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రం దేవేందర్, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మల్లేష్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పారదర్శకత, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ ప్రజాస్వామ్యానికి ప్రాథమిక అవసరాలని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు అయితే రాజిరెడ్డి, ఓరం సమ్మన్న, వెంకీ యాదవ్, లక్ష్మి, పరమేశ్వరి, ముత్యాల రాజయ్య, చంద్రన్న, కౌన్సిలర్లు బొడ్డు అశోక్, సహదేవుడు, అరుణ్ రావు, రాజు, రాధ, శారద, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్, భాస్కర్ రావు, కృష్ణారెడ్డి, అనిల్, పున్నం రవి, ఎండి రఫీ, ఓం ప్రకాష్, ట్రేడ్ యూనియన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీదేవి, మాలతి, ఏక్ రవి, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, రాజేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్, పని రజనీకాంత్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్, అఖిల్, ప్రేమ్ రాజు, కార్తీక్, ఆలయ కమిటీ చైర్మన్ సమయ పద్మక్క, కోమల, పుష్ప, వికాస్, ఏఐఎస్ఎఫ్ జోసఫ్, సీపీఎం నాయకులు రమేష్, సీపీఐ నాయకులు శ్రీకాంత్, పవన్, రాజేందర్, మునికుంట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. "ఓటు హక్కు మన హక్కు -- ప్రజాస్వామ్య పరిరక్షణ మన బాధ్యత" అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.

# గాజులపల్లిలో బతుకమ్మ వేడుకలకు విద్యుత్ సౌకర్యం




దౌల్తాబాద్,అక్టోబర్ 8(విజన్ ఆంధ్ర): బతుకమ్మ పండుగ సందర్భంగా గాజులపల్లి గ్రామంలోని చెరువు వద్ద మహిళలు, గ్రామస్థులకు ఇబ్బందులు లేకుండా అదనంగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు సర్పంచ్ పంజా స్వామి. పండుగ వేడుకలు సాయంత్రం వేళ నిర్వహించనున్న నేపథ్యంలో చెరువు పరిసరాల్లో వెలుతురు సౌకర్యం కల్పించేందుకు ఈ చర్య చేపట్టారు. దీంతో బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, సందీప్ రెడ్డి,రాజురెడ్డి,దుర్గారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# మాజీ జెడ్పీటీసిని పరామర్శించిన రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీష్ రెడ్డి

చేగుంట అక్టోబర్ 9 విజన్ ఆంధ్ర : చేగుంట మండల మాజీ జడ్పిటిసి మూదం శ్రీనివాస్ తండ్రి చనిపోయిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తనయుడు సోలిపేట సతీష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించినారు. మరియు చేగుంట మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, ఇబ్రహీంపూర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పట్నం తానీషా, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్దు తదితరులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# అంగన్వాడీ దరఖాస్తుల పరిశీలన

ముధోల్ : అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర ) మండలంలోని మూడు గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను అధికారులు బుధవారం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు అభ్యర్థులు సమర్పించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల విద్యార్హతలు, వయస్సు, స్థానికతతో పాటు సమర్పించిన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా అర్హతలను నిర్ధారించారు. అర్హత కలిగిన అభ్యర్థులను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేయనున్నట్లు సీడీపీఓ రాజశ్రీ తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా పరిశీలన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు సమర్పించిన వివరాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం అర్హులైన వారిని ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూడీసీ విజయ్ కుమార్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైటెక్ ప్రాజెక్టు వారి సహకారంతో మహిళ రైతులకు అవగాహన సదస్సు

చేగుంట అక్టోబర్ 9 విజన్ ఆంధ్ర : సెహగల్ ఫౌండేషన్ మరియు హైటెక్ ప్రాజెక్ట్ వారి సహకారంతో చేగుంట మరియు దౌల్తాబాద్ మండలాలలోని మహిళ రైతులతో వ్యవసాయం మరియు అనుబంధం కార్యకలపాలపై అంశాలవారీ శిక్షణ ఌ సామర్థ్యం పెంపుదాల కార్యక్రమం పై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు,డైరెక్టర్ డాక్టర్.సంభాజీ దత్తాత్రాయ్ నల్కర్, డాక్టర్ ప్రతాప్ రెడ్డి ఆగ్రోనామీ, .రవి కుమార్ ప్లాంట్ ప్రొటెక్షన్, వరి లో వాతావరణం మార్పుల వలన పంట లో తెగులు మరియు రోగాలు సోకుతునవి రైతులు ఈ రోగాలు మరియు తెగులు గుర్తించుకోని నివారణ చేసుకోవాలి, అలాగే భూమి ని బాగుచేసుకోవాలి పచ్చి రొట్టి లు వాడకం అలవాటు చేసుకోవాలి రైతులు, అదేవిధంగా పంట మారిపిడి చేసుకోవాలి కాలానికి అనువు గా అని. వివిధ రకాల పంటలు రోగాలు తెగులు వాటి నివారణకు తీసుకోవలిసిన జాగ్రత్తలు తెలిజేశారు అలాగే కిచెన్ గార్డెన్ పెంచుకోవడము వలన మన రోజు వారి నిత్య అవసరాలు అయినా కూరగాయలు మనమే పెంచుకొని వంటకాలు చేసుకొని ఆహరము లోకి కూరలు చేసుకొని తినవచ్చు మరియు ఆర్గానిక్ ఫార్మింగ్ చేసుకోవడం వలన మన ఆరోగ్యం బాగుంటాది పైన సైంటిస్ట్ లు తెలిపిన చూచనలు మహిళా రైతులకు చాలా ఉపయోగకరంగా విన్నరు,




ఈ కార్యక్రమంకు సెహగల్ ఫౌండేషన్ నుండి బాలరాజ్ ఆఫీస్ అడిమిన్, ప్రోగ్రామ్ లీడ్ నీరజ్ కుమార్, ప్రోగ్రామ్ లీడ్ శివ శరణ అప్పు, ప్రోగ్రామ్ లీడ్ గౌతమ్ భార్గవ్, సెహగల్ ఫౌండేషన్ మరియు హైటెక్ ప్రాజెక్ట్ చేస్తున్నా వివిధ వ్యవసాయం కార్యక్రమం గురించి వివరించారు,

ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినవారు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శివరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, రాఘవేంద్ర, శ్రవణ్, విజయ్.

# పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

## కవ్వాల్ గ్రామ సర్పంచ్ లకావత్ సక్క నాయక్

జన్నారం, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకుం టేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉ ంటారని కవ్వాల్ గ్రా మ సర్పంచ్ లకావత్ సక్క నాయక్ అన్నారు. పో షణ మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం రో జున జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ అంగ న్వాడీ కేంద్రంలో ఎస్ హెచ్ జి మెంబెర్స్, ఏఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు ,తల్లితండ్రులతో సమావే శం ఏర్పాటు చేసి పోషణ మాసంలో చేసిన కార్యక్ర మాలను వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ స ర్పంచ్ లకావత్ సక్క నాయక్ హాజరై మాట్లాడు తూ గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్య వం తులవుతారని అంగన్వా డీ కేంద్రాల ద్వారా టీచ ర్స్ అందిస్తున్నటువంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.వాణి, పాఠశాల



ఉపాధ్యాయులు బిక్కు, గోవిం ద్ ,అంగన్వాడీ టీచర్స్ చంద్రలీల, రజిత, జిజియా ఆయాలు , ఆశా ,పిల్లలు,తల్లితండ్రులు పాల్గొ న్నారు.

# కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్

మహాదేవపూర్ అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్ వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచుగా నమోదయ్యే నేరాలు, గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతలు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీట్లో ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించిన ఎస్పీ,గారు రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని



పోలీస్‌స్టేషన్ కావడంతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర ) ఎల్ నినో ప్రభావం వల్ల యాసంగి (రబీ) సీజన్‌లో నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును పెద్ద ఎత్తున చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో యాసంగిలో పంటల సాగు కార్యాచరణ ప్రణాళికపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి సాగుపై అధికంగా ఆధారపడకుండా జొన్న, మినుములు, పెసర్లు, కూరగాయలు, ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని, భూములు బీడుగా ఉండకుండా ప్రత్యామ్నాయ పంటలు, పప్పుధాన్యాలు, కూరగాయల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి సాగు ప్రణాళికపై సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. గత రబీ సీజన్‌లో సాగు పరిస్థితులను సమీక్షించి, లోటుపాట్లను అధిగమించేలా ఈసారి ముందస్తు కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియలను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పంపిణీలో ఎదురవుతున్న సమస్యలు, అడ్డంకులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సలహాలు సకాలంలో అందేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సాంప్రదాయ ఎరువుల వినియోగాన్ని తగ్గించి, నానో ఎరువుల వినియోగంపై రైతులకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. నానో డీఏపీ, నానో యూరియా వినియోగంతో పంటలకు అవసరమైన పోషకాలు సమర్థంగా అందడంతో పాటు దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. నానో ఎరువుల వల్ల రవాణా, నిల్వ, వినియోగం సులభమవడంతో పాటు రైతులకు ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. నానో ఎరువుల ప్రయోజనాలపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. కోరమండల్ సంస్థ ప్రతినిధులు కూడా గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు, ఉద్యానవన శాఖ అధికారి తిరుపతి, వ్యవసాయ శాఖ ఏడీఎలు శ్రీపాల్, రమేష్, కోరమండల్ సంస్థ అగ్రోనమిస్ట్ వినోద్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆటో ఛార్జీలకు కొత్త ధరల పట్టిక

బెల్లంపల్లి అక్టోబర్ 8 విజన్ ఆంధ్ర : పెరిగిన డీజిల్, గ్యాస్ ధరలకు అనుగుణంగా ఆటో ఛార్జీలను సవరించినట్లు తాండూరు మండల ఆటో యూనియన్ ప్రకటించ్చిరు గురువారం ఐబీ ఫ్లైఓవర్ కింద నూతన ధరల పట్టికను యూనియన్ గౌరవాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ శాలిగామ బానయ్య ఆవిష్కరించారు. కనీస ఛార్జీ రూ.20, ఎన్‌వీకే-3కు రూ.30, బెల్లంపల్లికి రూ.30, మంచిర్యాలకు రూ.70గా నిర్ణయించినట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు కొత్త ఛార్జీలకు సహకరించాలని కోరారు. ఆటో కార్మికులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా, వాహన ధ్రువీకరణ పత్రాలు, బీమా కలిగి ఉండటంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహ్మద్ హబీబ్ పాషా, చాంద్‌ఖాన్, రఫీఖాన్, విద్యాసాగర్, రేగుల రవి, పల్లె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కరెంట్ కోతలు

**- బావుల్లో నీళ్లు ఉన్న కరెంటు లేక పొలాలు ఎండుతున్నాయి**

**- ఎండిపోయిన పొలాలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 8 : రైతులు నమ్మి కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచుతున్నారని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ రైతులు అనేక పెట్టుబడులు పెట్టి వరి పంట వేస్తె కాంగ్రెస్ ప్రభుత్వం సరిపడ కరెంట్ అందించకపోతుందన్నారు. దింతో చేతికి వచ్చిన పంట నష్టపోవలిసి వస్తుందని, కనీసం బావుల్లో ఉన్న నీళ్లు అన్న పొలానికి పారించుకుందామంటే సరి కరెంటు రావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 24 గంటల విద్యుత్ అందిస్తామని హామీలు గుప్పించారని కనీసం అందులో సగం కరెంట్ ను సరఫరా చేయలేక పోతుందన్నారు. రోజుకు ఏడు ఎనిమిది గంటలు ఇస్తే ఇచ్చిన కరెంట్ ను కూడా ట్రిప్ చేస్తే ఎక్కడ పొలానికి అందుతుందని ప్రశ్నించారు. వ్యవసాయానికి సరిపడే కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సబ్ స్టేషన్ల దగ్గర రోడ్లు ఎక్కి పోరాటం చేస్తుంటే కనీసం ప్రభుత్వం మేలుకొనే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి ప్రతి బహిరంగ సభల్లో రైతుల గురించి మాట్లాడుతారు, కానీ చేతల్లో మాత్రం చూపించడం లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం పట్టించుకోని వ్యవసాయానికి సరిపడే కరెంట్ ను అందించి ఆదుకోవాలని కోరారు. లేకుంటే రైతుల పక్షాన నిలబడి బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆలుమల్ల నర్సింహారెడ్డి, అయిలేని గాల్ రెడ్డి, బత్తుల కొమురయ్య, గవ్వ హనుమశీతరెడ్డి, రాజీరెడ్డి పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు



భూపాలపల్లి అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర ) మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి హత్య కేసులో నిందితుడు పెరుగు రమేష్‌పై నేరం రుజువైనందున జీవిత ఖైదుతో పాటు రూ.4,000 జరిమానా విధిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె . జీవన్ కుమార్ తీర్పు వెలువరించారు. కేసు పూర్వాపరాలు మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన అక్కపెల్లి మల్లయ్య (38) 04-09-2020న అకినేపల్లి గ్రామంలోని కాకతీయ గ్రామీణ బ్యాంకుకు వెళ్లి రూ.50 వేల నగదు డ్రా చేశారు. ఈ విషయాన్ని గమనించిన పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన పెరుగు రమేష్ (26) మల్లయ్య వద్ద ఉన్న నగదును దోచుకోవాలనే ఉద్దేశంతో అతన్ని తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని పర్లపల్లి వైపు తీసుకువచ్చాడు. మార్గమధ్యంలో మద్యం కొనుగోలు చేసి, మల్లయ్య వ్యవసాయ బావి వద్ద ఇద్దరూ మద్యం సేవించారు. అనంతరం మద్యం మత్తులో ఉన్న మల్లయ్య తలపై బండరాయితో కొట్టి హత్య చేసి, అతని వద్ద ఉన్న రూ.50 వేల నగదును తీసుకొని మృతదేహాన్ని వ్యవసాయ బావిలో వదేసి నిందితుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మల్లయ్య ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించకపోవడంతో మృతుని తండ్రి మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ నిహారిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో పెరుగు రమేష్ హత్యకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో అప్పటి చిట్యాల సీఐ ఎం. సాయి రమణ దర్యాప్తును కొనసాగించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం సరైన సాక్ష్యాధారాలతో కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో కోర్టు మానిటరింగ్ ఆఫీసర్, పీసీర్ ఇన్‌స్పెక్టర్ బి రాజు పర్యవేక్షణలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జి . వెంకన్న, ఏ ఎస్ ఐ కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు జ్యోతి, పి శ్వేతలు సాక్షులను కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ నిందితుడికి వ్యతిరేకంగా సమర్థవంతమైన వాదనలు వినిపించారు. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారులు, ప్రస్తుత భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్ రావు, చిట్యాల సీఐ సతీష్, చిట్యాల ఎస్ఐ సురేష్‌తో పాటు కోర్టు మానిటరింగ్ ఆఫీసర్ పీసీర్ ఇన్‌స్పెక్టర్ బి . రాజు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జి . వెంకన్న ఏ ఎస్ ఐ , కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు జ్యోతి, పి శ్వేతలను జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్, ప్రత్యేకంగా అభినందించారు.




# విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

-మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు కేవలం చదువుతో పాటు ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్‌లో బీఆర్ఎస్ ప్యారామెడికల్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు అనేక చర్యలు చేపట్టామని గుర్తుచేశారు. మెడికల్, ప్యారామెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్ రంగాలతో పాటు అన్ని విభాగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చామని తెలిపారు. విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలనే కాకుండా, ప్రైవేట్ రంగంలో లభించే అవకాశాలను కూడా అందిపుచ్చుకునేలా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కళాశాలల్లో అందించే శిక్షణను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉత్తమ స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసం నర్సింగ్ రావు, మెట్టు ప్రసాద్‌తో పాటు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 11న మాలల సభ

– మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర): ఎస్సీ వర్గీకరణ మరియు రోస్టర్ పాయింట్లలో అవలంబించిన విధానానికి వ్యతిరేకంగా ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్‌లోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న మాల సంక్షేమ సంఘ భవనంలో భారీ 'మాలల సభ' నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

ఈ సమావేశానికి రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు డాక్టర్ మందాల భాస్కర్ వారి టీమ్ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు చెప్పారు. కావున జిల్లాలోని మాల సంక్షేమ సంఘం మండల, గ్రామ కార్యవర్గ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుకన్య, అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర, ముచ్చ రఘు, సీనియర్ నాయకులు సింగరి అశోక్, గైని ప్రకాష్, మేదరి స్వామి తదితరులు పాల్గొన్నారు.




# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్ట్స్ అండ్ కామర్స్‌లో గురువారం బతుకమ్మ సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష ముఖ్యఅతిథిగా విచ్చేసి, విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడి ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో మహిళలు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి పాటలు పాడుతూ సందడి చేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ సజీవ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదని, అది తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో వారికున్న అవినాభావ సంబంధానికి సాంస్కృతిక వైభవానికి ప్రతిరూపమని కొనియాడారు. ఆదిలాబాద్ జిల్లా సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వివిధ వర్గాల ప్రజలు ఐకమత్యంతో పండుగలు జరుపుకోవడం జిల్లా ప్రత్యేకత అని అన్నారు. యువత,



విద్యార్థులు మన తెలంగాణ పండుగలు మరియు సంస్కృతి విశిష్టతను సంపూర్ణంగా తెలుసుకుని, వాటిని భవిష్యత్ తరాలకు అందించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికం

**- ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది**

**- హుస్నాబాద్ రైతు ఆత్మ చైర్మన్ జంగపెల్లి ఐలయ్య**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 8 : ఓటర్ల జాబితా సవరణలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలను ప్రశ్నిస్తూ ప్రజల ఓటు హక్కు పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీలను వరుసగా రెండో రోజు అదుపులోకి తీసుకోవడాన్ని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ చైర్మన్ జంగపెల్లి ఐలయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన హక్కు అని, ప్రజలు తమకు నచ్చిన ప్రతినిధులను ఎన్నుకునే స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయనే అంశాలను ప్రశ్నిస్తూ ప్రతిపక్ష నాయకులు నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కుకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, నిర్బంధించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య హక్కులపై ఆందోళన కలిగించే పరిణామాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను వినాల్సిన అవసరం ఉందని, సమస్యలపై పారదర్శకమైన చర్చ జరగాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు సంబంధిత స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. రాహుల్ గాంధీకి మద్దతుగా నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను శాంతియుతంగా తెలియజేయాలని కోరారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా నిర్వాహకులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి..

## మహాదేవపూర్ సిఐ సూచించారు




మహాదేవపూర్ అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : బతుకమ్మ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ శాఖ సూచనలు పాటించాలని మహాదేవపూర్ సిఐ సూచించారు. బతుకమ్మ కార్యక్రమాల నిర్వాహకులు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు: బతుకమ్మ కార్యక్రమానికి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి, అవసరమైన అనుమతులు/సూచనలు తీసుకోవాలి. ప్రధాన రహదారులు, కూడళ్లలో రాకపోకలకు అంతరాయం కలిగించే విధంగా బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహించరాదు. కార్యక్రమ ప్రదేశంలో మద్యం సేవించి అల్లర్లు చేయడం, గొడవలు పడడం, అసభ్యకర ప్రవర్తనకు పాల్పడడం వంటి వాటిని అనుమతించరాదు.

డీజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగంలో పోలీసుల సూచనలు మరియు శబ్ద కాలుష్య నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. బాణసంచా వినియోగిస్తే తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి. ప్రమాదకరమైన రీతిలో బాణసంచా కాల్చరాదు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. స్వయంగా వాటిని తాకకుండా జాగ్రత్త వహించాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా లేదా అత్యవసర పరిస్థితి ఏర్పడినా వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలి. బతుకమ్మ పండుగను అందరూ ఆనందంగా, సురక్షితంగా మరియు ప్రశాంతంగా జరుపుకోవడానికి నిర్వాహకులు, యువత మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని సి ఐ మహాదేవపూర్ కోరారు.



# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు నిరంతరం కృషి చేయాలి

## - గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు

గజ్వేల్, 08 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : నూతనంగా ఎన్నుకోబడిన గజ్వేల్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసును గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా రంగంపేట గ్రామ సర్పంచ్ నడిగొప్పుల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ధర్మారెడ్డిపల్లి సర్పంచ్ కాసముల్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిద్దరినీ వంటేరు ప్రతాప్ రెడ్డి శాలువాలు కప్పి అభినందించారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు నిరంతరం కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, సర్పంచులు గజ్జల అరుణ శ్రీనివాస్ రెడ్డి, గౌడుగు జ్యోతి స్వామి, బ్యాగరి ప్రభాకర్, చెల్మెటి వెంకటలక్ష్మి, కల్పన బాలస్వామి, కొంటెమైన నాగలక్ష్మి నరసింహులు, ఫహీం, పోసాని లావణ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వన్యప్రాణుల వారోత్సవాల ముగింపు

జన్నారం,అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ టైగర్ జోన్ పరిధికి చెందిన జన్నారం అటవీ డివిజన్ లోని జన్నారం, తాళ్లపేట్, ఇందనపల్లి రేంజ్ ల పరిధిలో ఆయా రేంజ్ అధికారులు బాబా ఖాదర్ వలి, వికాస్ ల ఆధ్వర్యంలో వారం రోజుల నుండి కొనసాగుతున్న వన్యప్రాణుల వారోత్సవాలు గురు వారంరోజుతో ముగిశాయి. ముగింపు రోజు సంద ర్భంగా మండలకేంద్రంలోని ఈసీ సెంటర్ లో వి ద్యార్థులకు అడవులు, వన్యప్రాణుల గురించి వివ రించి ఉ పన్యాస,వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అం దజేశారు. ఈ సందర్భంగా స్థానిక రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ మాట్లాడుతూ వన్యప్రా ణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవు లు క్షేమంగా ఉంటేనే వన్యప్రాణులు జీవించగలు గుతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై చెట్లను నాటి వాటిని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నా రం ఎఫ్ఎస్ఓ శంకర్, అటవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాలకు బ్రిడ్జిల నిర్మాణం కోసం పరిశీలన

జన్నారం,అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర) : మండలం లోని గిరిజన గ్రామాలకు బ్రిడ్జిల నిర్మాణాల కోసం అధికారులు పరిశీలన చేశారు. జన్నారం నుండి గోండుగూడ గ్రామానికి వెళ్లేందుకు వాగుపై బ్రిడ్జి ని ర్మించే ప్రదేశాన్ని అదేవిధంగా జన్నారం నుండి లో తొర్రె గ్రామానికి వెళ్ళడానికి కడెం కెనాల్ పైన బ్రిడ్జి నిర్మించే ప్రదేశాన్ని బుధవారం రోజున హైదరాబాద్ నుండి వచ్చిన పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ స ర్వే అధికారులు వేరువేరుగా పరిశీలన చేశారు. ఈ రెండు బ్రిడ్జి నిర్మాణాలను దసరా పండగ అనంత రం ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాల కాలం నుండి రెం డు వాగుల ములంగా రాకపోకలకు త్రివ ఇబ్బంది లు ఎదుర్కొంటున్న గిరిజనుల కష్టాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలుసుకొని బ్రిడ్జిలను మంజూరు చే యించినందుకు గిరిజనులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమా లలో జన్నారం గ్రామ సర్పంచ్ అజ్మీరా కళావతి నందు నాయక్, లో తొర్రె గ్రామ సర్పంచ్



బోడ శంక ర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అ జ్మీర నందు నాయక్, సర్వే అధికారులు సాయి, కృష్ణ, హారిక, శ్రీకాంత్, లోతొర్రె ఉప సర్పంచ్ జ్ఞానే శ్వర్, వార్డు సభ్యులు భగవంత్ దాస్, మోహన్, శివకుమార్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జి క్యూటివ్ మెంబర్ పాపా గౌడ్ తదితరులు పా ల్గొన్నారు.

# సర్వే ప్రక్రియను పరిశీలించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి

గజ్వేల్ నియోజకవర్గం, 08 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) :ములుగు మండలం క్షీర సాగర్ గ్రామంలో నిర్వహిస్తున్న 'భూ భారతి' రీ-సర్వే ప్రక్రియను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు జరిగిన భూముల సర్వే తర్వాత, పెరిగిన జనాభాకు అనుగుణంగా తలెత్తిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకే ప్రభుత్వం భూ-భారతి రీ-సర్వేను చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. సర్వేయర్, లైసెన్స్ సర్వేయర్ కలిసి రెండు అధునాతన 'రోవర్' సాంకేతిక పరికరాలతో సర్వే నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం రోజుకు 30 నుండి 35 ఎకరాలు పూర్తవుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రీ-సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే పనులు ప్రారంభించి రోజుకు 40 ఎకరాలకు పైగా సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని రెవెన్యూ



రికార్డులలో పొందుపరచాలని తహసీల్దార్‌కు సూచించారు. భూ భారతి రీ-సర్వే ద్వారా హద్దులు, సర్వే నంబర్ల సమస్యలు రాకుండా పగడ్బందీగా నిర్ధారించడం జరుగుతుందని, కావున రైతులందరూ సర్వేకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్, స్థానిక సర్పంచ్ బాల్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ సేంద్రీయ సాగు వైపు అడుగులు వేయాలి

## - క్షీరసాగర్ పర్యటనలో కలెక్టర్ పిలుపు

గజ్వేల్ నియోజకవర్గం, 08 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో నరేష్ రెడ్డి అనే రైతు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కే. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. క్షీరసాగర్ గ్రామానికి చెందిన నరేష్ రెడ్డి దంపతులు ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. వ్యవసాయంపై ఉన్న మక్కువతో వారు తమ రెండున్నర ఎకరాల పొలంలో పూర్తిగా ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో వివిధ రకాల వరి, పండ్ల తోటలు మరియు కూరగాయలను సాగు చేస్తున్నారు. వారాంతపు సెలవు రోజుల్లో కుటుంబంతో కలిసి ఇక్కడికి వచ్చి సేంద్రీయ సాగు పనులను స్వయంగా పర్యవేక్షిస్తారని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్శనలో భాగంగా పొలంలో సాగు చేస్తున్న వివిధ పంటలను, ప్రకృతి ఆధారిత ఎరువుల వినియోగాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం స్థానిక రైతులతో, గ్రామస్తులతో మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం చేయడం ద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవడంతో పాటు సమాజానికి నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాలను అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్క రైతు సేంద్రీయ సాగు వైపు అడుగులు వేయాలని



పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం, సబ్సిడీ విత్తనాలు మరియు ప్రకృతి ఎరువులను అందిస్తామని వెల్లడించారు. అనంతరం రైతు నరేష్ రెడ్డితో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు. ఉద్యోగం చేస్తూనే ప్రకృతి వ్యవసాయంలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని, సేంద్రీయ వ్యవసాయం చేయాలనుకునే అనేకమందికి మీరు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, స్థానిక సర్పంచ్ బాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ లో రావణవధ

## కార్యక్రమం నిర్వహించొద్దు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 8 : పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ,ప్రజల మనోభావాలను దెబ్బతీసే రావణవధ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నిషేధించాలని కౌన్సిలర్ గాదెపాక రవీందర్ హితవు పలికారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ జనజాగృతి కార్యాలయంలో గురువారం రోజున జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో బ్రహ్మ మనసును గెలిచిన రావణశూరుడు రావణబ్రహ్మగా ఖ్యాతి గడించాడన్నారు. అలాంటి గణరాజ్య చక్రవర్తిని అవమానిస్తూ దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమం హేయమైన చర్య అని అభిప్రాయపడ్డారు. ఆ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున టపాకాయలు,బాణాసంచా కాల్చడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని విచారం వ్యక్తం చేశారు. అందుకే పర్యావరణ పరిరక్షణ కోసమైనా ఇలాంటి చర్యలు చేపట్టడం నిషేధించాలని రవీందర్ కోరారు.

హక్కులనేత "బాలగోపాల్" వర్ధంతి

మానవ హక్కుల నేత డాక్టర్ బాలగోపాల్ 17వ వర్ధంతి సందర్భంగా ఇదే సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ హక్కులకు భంగం కలిగిన ప్రతిచోట బాలగోపాల్ పోరాడినారని తెలిపారు. చుండూరు, కారంచేడు, గుజరాత్ వంటి ఎన్నో ఘటనలలో, బూటకపు ఎన్కౌంటర్లు జరిగిన చోట బాలగోపాల్ గొంతు వినిపించాడని అన్నారు ఈ కార్యక్రమంలో జనజాగృతి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, బీఎస్పీ నాయకులు బోయిని బాబు, ప్రజాసంఘాల నాయకులు మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, గడిపే చిన్నబాలు తదితరులు పాల్గొన్నారు.

# "అన్ని దానాల కంటే అన్నదానమే మిన్న"

## - ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్




గజ్వేల్, 08 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద అమావాస్య అన్న ప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ - స్రవంతి దంపతులు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, గజ్వేల్ కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది భిక్షపతి పాల్గొని మాట్లాడుతూ పితృపక్షాల పుణ్యకాలాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు దాతల సహకారంతో ఇక్కడ నిరంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ రోజు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉండే రావికంటి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులపై ఆ దేవుని అనుగ్రహం కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ "అన్ని దానాల కంటే అన్నదానం మిన్న" అని పేర్కొన్నారు. పితృపక్షాల సందర్భంగా ప్రతిరోజు నిర్వహిస్తున్న ఈ పవిత్ర అన్నదాన కార్యక్రమంలో తనకు, తన కుటుంబానికి భాగస్వామ్యం కల్పించిన వాసవి సేవా సమితి కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ప్రతినిధి దొంతుల సత్యనారాయణ, నేతి సంతోష్, కైలాస ప్రశాంత్, గందె సంతోష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు విస్తృత ఉపాధి అవకాశాలు

భూపాలపల్లి అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర ) జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అభ్యర్థులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.

జాబ్ మేళాలో అభ్యర్థుల సౌకర్యార్థం 15 రిజిస్ట్రేషన్ కౌంటర్లు, హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక కౌంటర్లు, టెంట్లు, షామియానాలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు, భోజనం, విద్యుత్, పార్కింగ్ తదితర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువత కోసం ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. జాబ్ మేళా విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఉదయం 7 గంటలకే పుష్ప గ్రాండ్‌కు చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్, క్యూల నిర్వహణ, రవాణా తదితర ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను, వైద్య కేంద్రం, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆసుపత్రిలోనూ అత్యవసర వైద్య సేవలకు అవసరమైన వైద్యులు, బెడ్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

# కష్టాల్లో నేనున్నా.. ఆపదలో అండగా నాగరమేష్ సేవా హస్తం

## - బాధితుల కన్నీళ్లు తుడుస్తూ.. ఆర్థిక భరోసా అందించిన బీఆర్ఎస్ నాయకుడు

## - సేవే లక్ష్యం.. ప్రజాసేవే మార్గంగా బాధితులకు భరోసా

మల్లంపల్లి, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): "సేవే లక్ష్యం.. ప్రజాసేవే నా మార్గం" అనే లక్ష్యంతో మల్లంపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలేపు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చీదర సంతోష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మల్లంపల్లి మండలంలోని ఐదు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

ములుగు జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు గోవిందర్ నాయక్తో కలిసి జిల్లా బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి, శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ బాధిత కుటుంబాలను పరామర్శించారు.

మల్లంపల్లి గ్రామంలో జీవనాధారంగా పెంచుకుంటున్న 70 పందులు అకస్మాత్తుగా మృతి చెందడంతో నష్టపోయిన గంట చిన్ని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

శ్రీనగర్ గ్రామపంచాయతీలో మేకల రాజేశం కుమారుడు, కోడలు ఇటీవల మృతి చెందడంతో విషాదంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

మంచినీళ్లపల్లి గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన మహమ్మద్ అజ్జిజు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు.

మల్లంపల్లి గ్రామంలో ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద



వృద్ధురాలు జంగం దేవేంద్రను పరామర్శించి ఆమె పరిస్థితిని తెలుసుకున్నారు. "కష్టంలో మీకు తోడుగా ఉంటా" అంటూ భరోసా ఇచ్చి తనవంతు ఆర్థిక సహాయం అందించారు.

మల్లంపల్లి గ్రామానికి చెందిన సారా లక్ష్మి క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆమెను పరామర్శించి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు తనవంతు సహాయంగా ఆర్థిక సాయం అందించారు.

ఈ సందర్భంగా బాడిశ నాగరమేష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం, కష్టాల్లో ఉన్నవారికి భరోసా కల్పించడమే తన సేవా లక్ష్యమని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో తనవంతు సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు.

జగదీష్ సేవలు చిరస్మరణీయం.. పార్టీకి ఆయన మరణం తీరని లోటు నాగ రమేష్

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ తొలి అధ్యక్షులు, తొలి జడ్పీ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీష్ తల్లిదండ్రులను బీఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. "జగదీష్ అన్న చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివి. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఆయన మరణం పార్టీకి, కార్యకర్తలకు తీరని లోటు జగదీష్ ఆశయాలను, ప్రజా సేవలో ఆయన చూపిన మార్గాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని నాగరమేష్ పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, జిల్లా నాయకులు ఖుర్భన్ అలీ, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు, రేణిగుంట్ల సురేష్, మహమ్మద్ పాషా, కుక్కల సంపత్ , ఒన్నాల మహేష్, అలీ రంజాన్, మంచినీళ్లపల్లి గ్రామ అధ్యక్షులు రాజ్‌కుమార్, ఇమ్మడి సమ్మయ్య, ఆకుల రమేష్, తోట వేణు, గుగులోత్ రామాల్, దొంతురల రవీందర్, సురేష్ సునీల్ శివ బొమ్మకంటి రమేష్, సాంబుల్, చిట్టిబాబు, సోయం ఈశ్వర్, పుల్లారావు, మహేష్, సంతోష్, ఇందిర రమేష్, అశోక్, సోషల్ మీడియా వారియర్ మునిగెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రహిత గ్రామంగా నాగారం

**- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచ్ గొరిగే ఉప్పలమ్మ బిక్షపతికి అవార్డు ప్రదానం**

లింగాల గణపురం అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నాగారం గ్రామం టీబీ రహిత గ్రామంగా ఎంపికై అరుదైన గుర్తింపు సాధించింది. గ్రామంలో టీబీపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యాధి నిర్మూలనకు సహకరించినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ ఘనత గ్రామ ప్రజల ఐక్యత, ఆరోగ్య సిబ్బంది కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా గురువారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగారం గ్రామ సర్పంచ్ గొరిగే ఉప్పలమ్మ బిక్షపతిని జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించి, అవార్డును అందజేశారు. నాగారం గ్రామాన్ని టీబీ రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములైన ఏఎన్ఎం, ఆశా వర్కర్, గ్రామ సిబ్బంది మరియు సంబంధిత ఆరోగ్య సిబ్బందికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం చేసిన కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. టీబీ రహిత గ్రామంగా నాగారం ఎంపిక కావడం పట్ల సర్పంచ్ గొరిగే ఉప్పలమ్మ బిక్షపతికి, గ్రామ ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి పలువురు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మహాబలిపురంలో అమ్మవారి విగ్రహాల పరిశీలన

**– గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు**



గజ్వేల్, 08 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య సమాజం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా, సకల హంగులతో నిర్మిస్తున్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల్లో ఒక కీలక ఘట్టం చోటుచేసుకుంది. ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించబోయే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహాల ఎంపిక మరియు సేకరణ కోసం గజ్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రత్యేకంగా తమిళనాడులోని చారిత్రాత్మక శిల్పకళా క్షేత్రమైన మహాబలిపురం (మామల్లాపురం) సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆర్యవైశ్య నాయకులు మహాబలిపురంలోని వివిధ శిల్పకళా కేంద్రాలను సందర్శించి, అక్కడ నిపుణులైన శిల్పులు చెక్కిన అత్యద్భుతమైన కృష్ణశిలా విగ్రహాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విగ్రహాల తయారీ నాణ్యత, శిల్పకళా మెళకువలు మరియు ఆగమ శాస్త్ర నియమాలను శిల్పులను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి దివ్యరూపం ఉట్టిపడేలా ఉండే శ్రేష్ఠమైన విగ్రహాన్ని ఆలయం కోసం ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్తా మాట్లాడుతూ అమ్మవారి విగ్రహాల ఎంపిక ప్రక్రియ త్వరలోనే పూర్తి కానుందని తెలిపారు. విగ్రహాల ఎంపిక పూర్తయిన వెంటనే వాటిని పూర్తి శాస్త్రోక్తంగా గజ్వేల్‌కు తరలించి, ఆలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. అనంతరం అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించడానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆలయం పూర్తయితే గజ్వేల్ పరిసర ప్రాంతాల్లోని భక్తులకు ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లనుంది అని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పల మెట్టయ్య, కృష్ణమూర్తి, కైలాస ప్రభాకర్, మహంకాళి శ్రీనివాస్, దూబకుంట లక్ష్మణ్, ములుగు రంగయ్య, కొమరవెల్లి శంకరయ్య, దూబకుంట ప్రభాకర్, చకిలం ఆంజనేయులు తదితరులు పేర్కొన్నారు.

# గజ్వేల్‌లో కాంగ్రెస్ శ్రేణుల 'బ్లాక్ డే'

**- నరేంద్ర మోడీకి సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ తొత్తుగా మారారు**

**- మోడీ ప్రభుత్వాన్ని దింపే వరకు పోరాటం ఆగదు**

**- తూంకుంట ఆంక్షారెడ్డి నేతృత్వంలో భారీ క్యాండిల్ ర్యాలీ**




గజ్వేల్, 08 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : ఓటు చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు చేపట్టిన ఆందోళనపై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో గురువారం సాయంత్రం 'బ్లాక్ డే' పాటించారు. డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్ కుమార్, అలాగే బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారాన్ని చెలాయిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ తొత్తుగా మారారని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో అక్రమ మార్గాల్లో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకే రాజ్యాంగబద్ధమైన ఎన్నికల కమిషన్‌ను బీజేపీ ప్రభుత్వం కీలుబొమ్మలా వాడుకుంటోందని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని వాడుకుంటూ చేస్తున్న ఈ అక్రమాలు ఇకపై సాగబోవని హెచ్చరించారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న ఇండియా కూటమి ఎంపీలను, నాయకులను అడ్డుకోవడం తీవ్ర సిగ్గుచేటని ఆంక్షారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా అవమానిస్తూ, దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల ప్రజా పోరాటాలను చూసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వణుకు పుట్టిందని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రధాని నరేంద్ర మోడీని అధికార పీఠం నుంచి దింపే వరకు తమ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని, నిరంతర ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు సమీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జహీర్, అంజి యాదవ్, గుంటుకు శ్రీనివాస్, సారిక శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం ఓపెన్ కాస్ట్ ను వ్యతిరేకిద్దాం

**దిలీప్.వి- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**-మానవ హక్కుల వేదిక**

మల్లంపల్లి, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామ లో గల రామప్ప చెరువుకు అతి సమీపంలో సింగరేణి కాలరీస్ కంపెనీ బొగ్గు తవ్వకం కోసం ఓపెన్ కాస్టు ప్రాజెక్టు ను చేపడుతున్నది. ఈ ప్రాజెక్టు రామప్ప చెరువు దిగువన నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ప్రాజెక్టు వల్ల విపరీతమైనటువంటి పర్యావరణ విధ్వంసమే కాకుండా మూడు టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల రామప్ప చెరువు కు సైతం హాని జరగవచ్చును అని పర్యావరణవేత్తలు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతూ ఉన్నారు. అంతేకాక ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ వారసత్వ కట్టడం గా యూనెస్కో చే గుర్తింపబడిన రామప్ప గుడి యొక్క మనుగడ కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది. ఓపెన్ కాస్టు గనిలో జరిపే పేలుళ్ల వల్ల భూమి అంతర్గత పొరల్లో వచ్చే పగుళ్ల వల్ల రామప్ప చెరువు యొక్క భద్రతకు పెనుముప్పు ఉన్నది. అంతేకాక ఈ ఓపెన్ కాస్టు ప్రాజెక్టు కోసం సుమారు నాలుగువేల ఎకరా ల భూమి సింగరేణి యాజమాన్యం సేకరించనున్నది. అందువల్ల పెద్ద ఎత్తున ప్రజలు నిరాశ్రయులు అయ్యే ప్రమాదం ఉన్నది. ఇంత పెద్ద నష్టానికి కారణం అయ్యే ఓపెన్ కాస్టు ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే నిలివేయాలని కోరుతూ జంగాలపల్లి క్రాస్ నుండి వెంకటాపురం మండల కేంద్రం వరకు మానవ హక్కుల వేదిక చైతన్య ర్యాలీని తేదీ 10పర్యావరణాన్ని కాపాడుకుందాం ఓపెన్ కాస్ట్ ను వ్యతిరేకిద్దాంలి



దిలీప్.వి
ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి
మానవ హక్కుల వేదిక

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామ లో గల రామప్ప చెరువుకు అతి సమీపంలో సింగరేణి కాలరీస్ కంపెనీ బొగ్గు తవ్వకం కోసం ఓపెన్ కాస్టు ప్రాజెక్టు ను చేపడుతున్నది. ఈ ప్రాజెక్టు రామప్ప చెరువు దిగువన నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ప్రాజెక్టు వల్ల విపరీతమైనటువంటి పర్యావరణ విధ్వంసమే కాకుండా మూడు టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల రామప్ప చెరువు కు సైతం హాని జరగవచ్చును అని పర్యావరణవేత్తలు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతూ ఉన్నారు. అంతేకాక ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ వారసత్వ కట్టడం గా యూనెస్కో చే గుర్తింపబడిన రామప్ప గుడి యొక్క మనుగడ కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది. ఓపెన్ కాస్టు గనిలో జరిపే పేలుళ్ల వల్ల భూమి అంతర్గత పొరల్లో వచ్చే పగుళ్ల వల్ల రామప్ప చెరువు యొక్క భద్రతకు పెనుముప్పు ఉన్నది. అంతేకాక ఈ ఓపెన్ కాస్టు ప్రాజెక్టు కోసం సుమారు నాలుగువేల ఎకరా ల భూమి సింగరేణి యాజమాన్యం సేకరించనున్నది. అందువల్ల పెద్ద ఎత్తున ప్రజలు నిరాశ్రయులు అయ్యే ప్రమాదం ఉన్నది. ఇంత పెద్ద నష్టానికి కారణం అయ్యే ఓపెన్ కాస్టు ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని కోరుతూ జంగాలపల్లి క్రాస్ నుండి వెంకటాపురం మండల కేంద్రం వరకు మానవ హక్కుల వేదిక చైతన్య ర్యాలీని తేదీ 10అక్టోబర్ 2026 శనివారం నాడు ఉదయం ఎనిమిది గంటల నుండి నిర్వహించనున్నది. ఇట్టి ర్యాలీలో పాల్గొనవలసిందిగా పర్యావరణ ప్రేమికులను రైతులను విద్యార్థులను మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆహ్వానిస్తూ ఉన్నది.అక్టోబర్ 2026 శనివారం నాడు ఉదయం ఎనిమిది గంటల నుండి నిర్వహించనున్నది. ఇట్టి ర్యాలీలో పాల్గొనవలసిందిగా పర్యావరణ ప్రేమికులను రైతులను విద్యార్థులను మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆహ్వానిస్తూ ఉన్నది.



# టీబీ కేసులు లేని గ్రామంగా కోర్వోల్‌కు గుర్తింపు

చౌటకూర్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం టీబీ ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో చౌటకూర్ మండలంలోని కోర్పోల్ గ్రామ పంచాయతీని టీబీ కేసులు లేని గ్రామంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కోర్పోల్ గ్రామ సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో కే. శంకర్, పంచాయతీ కార్యదర్శి మల్లేశంలకు అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జానకి రెడ్డి, డీఎంహెచ్ఓ శ్రీమతి లలితా దేవిలు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే. శంకర్ మాట్లాడుతూ.. చౌటకూర్ మండలంలోని అన్ని గ్రామాలను టీబీ కేసులు లేని గ్రామాలుగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. టీబీ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, అనుమానిత కేసులను గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కోర్పోల్ గ్రామం టీబీ కేసులు లేని గ్రామంగా గుర్తింపు పొందడం పట్ల గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# వేముల గ్రామంలో ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

మహబూబ్‌నగర్ : మూసాపేట మండలం వేముల గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ సంస్థలను మండల ప్రత్యేక అధికారి గంప శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి కార్యాలయ నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోని ప్రభుత్వ సంస్థలను పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సౌకర్యార్థం చేతులు కడుక్కునే ట్యాపులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఆహారం నాణ్యతను పరిశీలించారు. తనిఖీ సమయంలో చిన్నారులు నిద్రలో ఉన్నారు. పల్లె దవాఖానాను సందర్శించి సిబ్బంది హాజరు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. తనిఖీ సమయంలో వైద్యాధికారి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలను తెలుసుకోగా, సేవలపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కంప్యూటర్ గది, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో అదనంగా మూడు తరగతి గదులు, గ్రంథాలయం, భోజనశాల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులతో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రం, పల్లె దవాఖానాలో అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.

# మొక్కజొన్న రైతులకు శాస్త్రీయ సస్యరక్షణపై శిక్షణ

భిక్కనూర్, అక్టోబర్ 8 ( విజన్ ఆంధ్ర ): భిక్కనూర్ మండలం గుర్జకుంట గ్రామంలో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు శాస్త్రీయ సస్యరక్షణ పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మొక్కజొన్న పంటలో కనిపించే వివిధ పురుగు, తెగుళ్లను గుర్తించే విధానంతో పాటు వాటికి సహజంగా అడ్డుకట్ట వేసే మిత్ర పురుగుల గుర్తింపుపై ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి హొన్నప్పగౌడ రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ విశ్లేషణ, పంటల పరిశీలన, ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ యాప్ వినియోగంపై ప్రాయోగికంగా వివరించారు.

మొక్కజొన్నలో సమగ్ర పురుగు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్త డాక్టర్, అనిల్‌రెడ్డి రైతులకు వివరించారు. పంటకు నష్టం కలిగించే ప్రధాన పురుగులు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి, పర్యావరణానికి హాని కలగకుండా వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.



మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ రైతులు తమ మొక్కజొన్న పొలాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. పురుగు, తెగుళ్లను తొలిదశలోనే గుర్తించి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించడంతో పాటు నాణ్యమైన, స్థిరమైన దిగుబడులు సాధించవచ్చన్నారు.

కార్యక్రమంలో గుర్జకుంట గ్రామ సర్పంచ్ సంతోష్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, రైతు పొలంబడి కార్యక్రమానికి హాజరైన రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**- ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.**

చౌటకూర్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. చౌటకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపట్ల గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు అనుబంధ విభాగాల నూతన పదవులను ప్రకటించి, నాయకులకు బాధ్యతలను అప్పగించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని నాయకులు సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ మండల స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో నూతన నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మహిపాల్ రెడ్డి (కోర్పోల్), ప్రధాన కార్యదర్శిగా జైపాల్ రెడ్డి (చౌటకూర్), కోశాధికారిగా కమ్మరి సాయిలు (శివంపేట్)లను



నియమించారు. అలాగే పార్టీ అనుబంధ విభాగాలకు కూడా నూతన అధ్యక్షులను ప్రకటించారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా చింత ఆంజనేయులు (బద్రి గూడెం), ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పల్లె ప్రశాంత్ (శివంపేట్), ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా గణపతి (బొమ్మరెడ్డి గూడెం), మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మూలానా తాద్దాన్ పల్లి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దరీ లక్ష్మి (సరాఫ్ పల్లి)లను నియమించారు.

అదేవిధంగా ముఖ్య సలహాదారులుగా మండల శివకుమార్ (ఉప్పరగూడెం), బాలా గౌడ్ (గంగోజీపేట)లకు బాధ్యతలు అప్పగించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు పార్టీ అధిష్ఠానం, మండల నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపట్ల గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి, శివంపేట సర్పంచ్ సంధ్యా రాణి మల్లికార్జున్ గౌడ్, ఉప్పరిగూడెం గొల్ల మల్లేశం, సుల్తాన్పూర్ సర్పంచ్ గీతా రమేష్ ,గంగోజీపేట సర్పంచ్ నవనిత అశోక్, వెండికోల్ సర్పంచ్ మల్లారెడ్డి, సర్వేపల్లి సర్పంచ్ నంది కంటి రామచందర్ రెడ్డి, చక్రియాల సర్పంచ్ అనసూయ రాజశేఖర్ ,తాడిదలపల్లి సర్పంచ్ అంజమ్మ కాశి ,లింగంపల్లి సర్పంచ్ రాజు , పోసాని పల్లె సర్పంచ్ బాలరాజు రేణుక, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పత్తి రాములు ,సంజీవు , మాజీ ఉప సర్పంచ్ రామ గౌడ్, లింగంపల్లి మాజీ సర్పంచ్ ప్రభు రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వర్కల రమేష్, మహేందర్ రెడ్డి, వినయ్ బద్రి గూడెం, ఉపసర్పంచ్ చంద్రయ్య ,సుల్తాన్పూర్ ఉపసర్పంచ్ మహేష్ యాదవ్, సుల్తాన్పూర్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పోసాని పల్లె గోపాల్,చౌటకూర్ మల్లికార్జున గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన పేరపాక దీపక్



మహబూబ్ నగర్ : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రిజిస్ట్రార్‌గా (నా) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పేరపాక దీపక్ గురువారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసి, పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు.

# ప్రజల కోసం చేసిన పోరాటం ఫలించింది

### - మహంకాళి నగర్‌లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 09: అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి. అనిల్ రెడ్డి చేసిన పోరాటం ఫలించింది. ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్‌లో గత కొంతకాలంగా తీవ్రంగా ఉన్న డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది.

జూన్ 02, 2026న మహంకాళి నగర్ ప్రధాన రహదారిపై సుమారు 15 రోజులుగా మురుగు నీరు పొంగిపొర్లుతూ రహదారి మొత్తం చెరువును తలపించిన పరిస్థితి నెలకొంది. సమస్యను పరిష్కరించాలంటూ స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో డి. అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు భారీ ర్యాలీ నిర్వహించారు.

మురుగు నీటిలోనే కూర్చొని ధర్నా చేపట్టి ప్రజల సమస్యపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించేలా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డిపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేసినా, ప్రజల సమస్య పరిష్కారమయ్యే వరకు ఆయన వెనకడుగు వేయకుండా నిరంతరం పోరాటం కొనసాగించారు.

ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని పట్టుదలతో చేసిన పోరాటం చివరకు ఫలించింది. అక్టోబర్ 08, 2026న మహంకాళి నగర్‌లో డ్రైనేజీ సమస్య పూర్తిగా పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని నిరూపించిన డి. అనిల్ రెడ్డి పోరాటానికి ఇది నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పేర్కొన్నారు.

# రీ-సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

### - పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి
### - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 8, ( విజన్ ఆంధ్ర ) : రంగారెడ్డి జిల్లాలో చేపడుతున్న రీ-సర్వే పనులను మరింత సమర్థవంతంగా, కచ్చితత్వం, పారదర్శకతతో నిర్వహించేందుకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో, సహాయ సంచాలకులు, సర్వే మరియు భూ రికార్డుల శాఖ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల సర్వేయర్లు, లైసెన్స్డ్ సర్వేయర్లు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో కచ్చితత్వం, పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆధునిక సర్వే పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. భూ సరిహద్దులు, గ్రామ కంఠం, ప్రభుత్వ భూముల సరిహద్దుల గుర్తింపు తదితర ప్రక్రియలను నిర్దేశిత విధానాల ప్రకారం పూర్తి చేయాలని ఆయన తెలిపారు.

**108 గ్రామాల్లో రీ-సర్వేకు చర్యలు**

కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ సర్వే, సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, హైదరాబాద్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలో 41 నాన్-క్యాడ్రస్ట్రల్, 67 క్యాడాస్ట్రల్... మొత్తం 108 గ్రామాలను రీ-సర్వే కోసం గుర్తించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్లు కూడా జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 15 గ్రామాల్లో రీ-సర్వే పనులు ప్రారంభమయ్యాయని, ఆయా గ్రామాల్లో గ్రామ సరిహద్దులు, గ్రామ నివాస ప్రాంత సరిహద్దులు, ప్రభుత్వ ఆస్తుల సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. నాలుగు గ్రామాల్లో ప్రక్రియ పూర్తయిందన్నారు. రెండు గ్రామాలకు సంబంధించిన రికార్డులను నాణ్యత పరిశీలన కోసం సెంట్రల్ సర్వే ఆఫీస్‌కు పంపగా, మరో రెండు గ్రామాలకు సంబంధించిన రికార్డ లను సెంట్రల్ సర్వే ఆఫీస్ నుంచి ఆమోదంతో తిరిగి అందినట్లు తెలిపారు. ఆ రెండు గ్రామాలకు సంబంధించిన క్లియరెన్స్ స్టేట్మెంట్ ను తయారీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

రీ-సర్వే కార్యక్రమం కోసం జిల్లాలో 15 పెంటెక్స్ రివర్స్ అందుబాటులో ఉండగా, 15 మంది మండల సర్వేయర్లు, లైసెన్స్డ్ సర్వేయర్లు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటివరకు 19 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించినట్లు వెల్లడించారు. గ్రామస్థులకు రీ-సర్వే ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, వారి సహకారంతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

**పెండింగ్ రెవెన్యూ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి**

జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు, సాదాబైనామా, భూ భారతి తదితర అంశాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, ప్రజా సమస్యలపై అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభ్యర్థనలను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా గౌరవ శాసనసభ్యుల ద్వారా వచ్చిన ప్రజా సమస్యలు, అభ్యర్థనలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రీ-సర్వే పనులతో పాటు పెండింగ్ రెవెన్యూ అంశాల పరిష్కారంలో ప్రతి అధికారి బాధ్యతతో, పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ బి. చంద్ర రెడ్డి సూచించారు.

# కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలి

### - చార్మినార్ బ్రేవరీస్ పరిశ్రమలో సీఐటీయూ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే

చౌటకూర్, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామంలో ఉన్న చార్మినార్ బ్రేవరీస్ పరిశ్రమలో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్కా రాములు హాజరై కార్మికుల సమస్యలు, హక్కుల పరిరక్షణపై మాట్లాడారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు ఐక్యంగా పోరాటాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రధానంగా పలు డిమాండ్లను ముందుకు తీసుకువచ్చింది. లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికుల హక్కులను కాపాడాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో




ముఖ్య అతిథి చుక్కా రాములు మాట్లాడుతూ.. కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా సాగించిన పోరాటాల ఫలితంగా అనేక హక్కులు, సౌకర్యాలను సాధించుకున్నారని తెలిపారు. ఆ హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందన్నారు. కార్మికుల ప్రయోజనాలకు సంబంధించిన చట్టాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్న సమయంలో, లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, వేతనాలు, పని పరిస్థితులపై ప్రభావం చూపే మార్పులు తీసుకురావడం సరికాదని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పని ప్రదేశాల్లో రక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులను కాపాడాలని, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న విధానాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలను కొనసాగిస్తామని సీఐటీయూ నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టే కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగ రెడ్డి, బాగారెడ్డి, పర్మినెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నరావు, యూనియన్ ఆఫీస్ బేరర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# చందంపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

చిన్న శంకరంపేట మండలం (విజన్ ఆంధ్ర )8: మండల పరిధిలోని చందంపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉషోదయ లేజర్ కమిటీ ఆసుపత్రి విజన్ తెలంగాణ ఫౌండేషన్ మేడ్చల్ వారి సహకారంతో చందంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని వృద్ధులకు మహిళలకు తలనొప్పి మెడనొప్పి దగ్గర చూపు దూరం చూపు తదితర కంటి పరీక్షలు పరీక్షించారు. విజన్ తెలంగాణ ఫౌండేషన్ మేడ్చల్ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సంతోష్ కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

## - ఆర్థిక సహాయం అందజేత



గజ్వేల్ నియోజకవర్గం, 08 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన అర్కల భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మర్కూక్ మండల మాజీ ఎంపీపీ పాండు గౌడ్, పాములపర్తి సర్పంచ్ భవాని బాలకిషన్, బీఆర్ఎస్ మార్కుక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్, ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్, వార్డు మెంబర్ దండు కరుణాకర్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ ఆర్థిక సహాయం అందజేశారు.

# ఫోన్ ఇవ్వనన్నందుకు కర్రలతో కొట్టి చంపేశారు!

## - చేవెళ్ల కందవాడ డంపింగ్ యార్డులో దారుణం

## - పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు

చేవెళ్ల, అక్టోబర్ 08 (విజన్ ఆంధ్ర): కేవలం ఓ మొబైల్ ఫోన్ కోసం జరిగిన వివాదం నిండు ప్రాణాన్ని బలిగొన్నది. ఫోన్ పాస్‌వర్డ్ చెప్పలేదన్న ఆగ్రహంతో ఓ గుర్తుతెలియని వ్యక్తిని చెక్క కర్రలతో చితకబాది దారుణంగా హత్య చేసిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి 11 నుంచి 11.30 గంటల ప్రాంతంలో చేవెళ్ల బస్‌స్టాండ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి (40-45) వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను కొందరు చోరీ చేశారు. బాధితుడు తన ఫోన్ తిరిగి ఇవ్వాలని, లేకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించాడు. దీంతో నిందితులు అతడిని మాటల్లో పెట్టి, మభ్యపెడుతూ చేవెళ్ల మున్సిపల్ కందవాడ వార్డు పరిధిలోని డంపింగ్ యార్డు వద్ద ఉన్న ఒక షెడ్డులోకి తీసుకెళ్లి ఫోన్ లాక్ తీసేందుకు పాస్‌వర్డ్ చెప్పాలని తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అందుకు బాధితుడు ససేమిరా అనడంతో దుండగులు మొదట చేతులతో పిడిగుద్దులు గుద్ది, ఆ తర్వాత చెక్క కర్రలతో తలపై విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్ర రక్తస్రావమై బాధితుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా, ఆధారాలు మాయం చేసేందుకు బాధితుడి ఫోన్‌ను డంపింగ్ యార్డులో చెత్త కాలుతున్న మంటల్లో పడేశారు. గురువారం మధ్యాహ్నం 1:20 గంటల ప్రాంతంలో ఈ ఘటనకు సంబంధించి ఓ నిందితుడు స్వచ్ఛందంగా స్టేషన్‌కు వచ్చి పోలీసుల ఎదుట లొంగిపోయి నేరాన్ని అంగీకరించాడు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమరెడ్డి విజయం ఖాయం..

## కాంగ్రెస్ అభ్యర్థి విజయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా..

ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర),హైదరాబాద్: నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన రామిరెడ్డి సర్వోత్తమరెడ్డి గురువారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్వోత్తమరెడ్డికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్వోత్తమరెడ్డి ఘన విజయం సాధిస్తారన్న ధీమాను మంత్రి వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలపై అవగాహన, పార్టీ పట్ల నిబద్ధత, పట్టభద్రులు--ఉద్యోగ వర్గాలతో ఉన్న అనుబంధం సర్వోత్తమరెడ్డికి కలిసొస్తాయని మంత్రి పేర్కొన్నారు. పట్టభద్రుల ఆశయాలను శాసనమండలిలో బలంగా వినిపించే అవకాశం సర్వోత్తమరెడ్డికి కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు.



ప్రస్తుతం ఏఐసీసీ, టీపీసీసీ సభ్యుడిగా కొనసాగుతున్న సర్వోత్తమరెడ్డి, పార్టీ శ్రేణులు, పట్టభద్రులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# మోడల్ సోలార్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

## - సౌర విద్యుత్తుపై గ్రామస్థులకు అవగాహన సదస్సు

భిక్కనూర్ , అక్టోబర్ 8 ( విజన్ ఆంధ్ర ) : భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేసేందుకు గ్రామపంచాయతీ తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం సంయుక్తంగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు గురువారం రామేశ్వర్ పల్లి గ్రామంలో సౌర విద్యుత్తుపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చేపూరి రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అంకోల్ క్యాంప్ సర్పంచ్ బి. రాము, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపల్ డాక్టర్,ఆర్. సుధాకర్ గౌడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**తరతరాలకు తరగని శక్తి సౌర విద్యుత్తు**

ఈ సందర్భంగా బి. రాము మాట్లాడుతూ సౌర విద్యుత్తు తరతరాలకు ఉపయోగపడే పునరుత్పాదక శక్తి వనరని అన్నారు. అంకోల్ క్యాంప్‌ను హరిత ఆదర్శ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రామేశ్వర్ పల్లిలోనూ సౌర విద్యుత్తు వినియోగానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ వంటి పథకాల ద్వారా గృహాలపై సౌర విద్యుత్తు వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవచ్చని, 2, 3 కిలోవాట్ సామర్థ్యాల వ్యవస్థలకు సబ్సిడీ, రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

**సౌర విద్యుత్తుతో ఆర్థిక ప్రయోజనాలు**

మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ సౌర విద్యుత్తు వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. రామేశ్వర్ పల్లిని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం చేస్తున్న కృషిని అభినందించారు.

**గ్రీన్ ఎనర్జీకి సౌర విద్యుత్తే మార్గం..**

డాక్టర్, ఆర్. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉ ందన్నారు. పర్యావరణ పరిరక్షణకు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. సౌర విద్యుత్తు పర్యావరణహితమైన గ్రీన్ ఎనర్జీగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

లి రైతులు సైతం సౌర విద్యుత్తును వినియోగించాలి.

సహకార సంఘం చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోనూ సౌర విద్యుత్తు వినియోగాన్ని పెంచాలని సూచించారు. రైతులకు ప్రయోజనం కలిగేలా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

**ప్రతి ఇంటికీ సౌర విద్యుత్తు లక్ష్యం**

సర్పంచ్ చేపూరి రాణి, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబానికి సౌర విద్యుత్తుపై అవగాహన కల్పించి, వీలైనంత ఎక్కువగా సౌర విద్యుత్తు వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ సోలార్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

సదస్సులో సౌర విద్యుత్తు వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రుణ సదుపాయాలు, గృహాలు, వ్యవసాయ అవసరాలకు సౌర విద్యుత్తు వినియోగం తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామానికి అవసరమైన హైబ్రిడ్ సోలార్ సిస్టమ్ ఏర్పాటుపైనా చర్చించారు.

కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్, ఎస్. నారాయణ గుప్తా, కమిటీ సభ్యులు డాక్టర్, జి. సునీత, కె. శ్రీకాంత్, వీడీసీ అధ్యక్షుడు ఆది సూర్యకాంత్ రెడ్డి, పక్కల నర్సారెడ్డి, భూమిరెడ్డి, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్, గ్రామ కార్యదర్శి శ్యామ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల అరికట్టేందుకు క్షుణంగా తనిఖీ

చిన్న శంకరంపేట మండలం (విజన్ ఆంధ్ర )8:కేంద్రంలో డి.ఎస్.పి ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక ఎస్సై శివానందం అతని బృందం కలిసి తనిఖీ నిర్వహించారు పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాల్లో ముఖ్యంగా పాన్ షాప్ కిరాణా షాప్ మరియు ఇతర దుకాణాల్లో గంజాయి ఇతర నిషేధ మత్తుపదార్థాల అమ్మకాలను అరికట్టేందుకు క్రమంగా తనకి నిర్వహించారు దుకాణాల యజమానియాలకు గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించవద్దని నిల్వ చేయవద్దని ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు మైనర్ కు అమ్మ వద్దని మత్తు పదార్థాలు ఎవరైనా అమ్ముతున్నారన్న సమాచారం అందిస్తే వారిని అభినందిస్తాం ఆ షాప్ యజమాని పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు

## గ్రామపంచాయతీ పనులపై డీపీఓ సంతృప్తి

లోకేశ్వరం : అక్టోబర్ 8 : విజన్ ఆంధ్ర. లోకేశ్వరం మండలం లోని అబ్దుల్లాపూర్ గ్రామపంచాయతీని డీపీఓ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో చేపట్టిన



అభివృద్ధి పనులను పరిశీలించి, వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టే పనులను నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ సల్మాన్ రాజ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, నాయకులు భోజన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు.






# పూల పండుగతో పులకించిన శ్రీ అక్షర పాఠశాల

### ముందస్తు బతుకమ్మ వేడుకల్లో విరిసిన చిరునవ్వులు

ముధోల్, అక్టోబర్ 08: విజన్ ఆంధ్ర. దసరా సెలవులను పురస్కరించుకొని ముధోల్‌లోని శ్రీ అక్షర పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను గురువారం అంగరంగ వైభవంగానిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు ఉత్సాహంగా పాల్గొనిపూలపండుగనుఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

ఈసందర్భంగావిద్యార్థినులు, ఉపాధ్యాయినులు తంగేడు, గునుగు, బంతి తదితర రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో సంప్రదాయ లంగా ఓణీలు ధరించిన విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలతో సందడి చేశారు. విద్యార్థినుల ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక




అని పేర్కొన్నారు. పూల పండుగ వెనుక ఉన్న శాస్త్రీయ విశేషాలు, ప్రకృతితో మానవ సంబంధం, స్త్రీశక్తి గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్, ఉపాధ్యాయులు మధుసింధే, మహేందర్, సంతోష్‌తో పాటు ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిచ్కుందలో నూతన బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

బిచ్కుంద, అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర): బిచ్కుంద ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బిచ్కుంద మున్సిపాలిటీలో నూతనంగా బార్ ఏర్పాటు చేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు.

నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి జిల్లా ఆబ్కారీ కార్యాలయానికి ఇప్పటివరకు 13 దరఖాస్తులు అందినట్లు ఆయన వెల్లడించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

దరఖాస్తుదారులు ఫారం-1 ద్వారా రూ.1 లక్ష దరఖాస్తు రుసుమును డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలాన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేయాలని సూచించారు.

దరఖాస్తులను అక్టోబర్ 12వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా ఆబ్కారీ కార్యాలయంలోని కార్యాలయ పనివేళల్లో సమర్పించవచ్చని తెలిపారు.



ఎంపికైన బార్‌కు సంబంధించి ప్రతి సంవత్సరం రూ.30 లక్షల ఎక్సైజ్ పన్ను ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం విడతల వారీగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

బార్ కేటాయింపు ప్రక్రియను అక్టోబర్ 16వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు.

అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట

- మేయర్ ను నిలదీసిన అధికార పార్టీ కార్పొరేటర్లు
- రసాబసగా సాగిన మున్సిపల్ సమీక్ష సమావేశం

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 8 (విజన్ ఆంధ్ర) గురువారం మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ ధరణి మధుకర్ అధ్యక్షతన సభ ప్రారంభమైన కొన్ని నిమిషాలలోనే ఎమ్మెల్యే వర్గం అసమ్మతి వర్గం కార్పొరేటర్ల మధ్య మా డివిజన్లలో అభివృద్ధి కుంటుపడిపోయిందని కనీసం పారిశుద్ధ కార్మికులను సైతం విధులకు హాజరుకాకుండా చేస్తూ పెన్షన్ అర్జీల కొరకు డివిజన్లో మరొక వ్యక్తులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ అర్హులైనటువంటి వారి నుండి ఐదు నుండి పదివేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేయగా ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సమన్వయం కోల్పోయిన కార్పొరేటర్లు వ్యక్తిగత దూషణలతో చెలరేగిపోవడంతో కొన్ని క్షణాలు యుద్ధ వాతావరణం ఏర్పడింది. ఇదే తరుణంలో భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలైన బలహీన వర్గాల కోసం నిర్మించినటువంటి ఇండ్లను పంపిణీ చేయడంలో విఫలమయ్యారని పారదర్శకత పాటించకపోవడంతో నిబంధనలను అతిక్రమించి ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నటువంటి కార్యకర్తలను మాత్రమే ఇండ్లను లబ్ధిదారుల గుర్తించి కేటాయించడం విమర్శలకు దారితీసింది. బిఆర్ఎస్ కార్పొరేటర్లు మాట్లాడుతూ కాలనీలలో పారిశుద్ధ్య సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని కోతులు కుక్కల బెడద అధికమవుతున్నప్పటికీ పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు



వ్యవహరిస్తుందని ఆరోపించారు. అనంతరం గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంచిర్యాల పట్టణంలోని ఆసుపత్రులలో వెలువడే వ్యర్థాలను డంపు చేయడంతో త్రాగునీరు కలుషితం అవడం కాకుండా రానున్న పుష్కరాలకు రానున్న భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తరలించే ఏజెన్సీని రద్దు చేయాలని కార్పొరేటర్లు కోరడంతో మేయర్ సానుకూలంగా స్పందించి రద్దు చేసేందుకు ఆదేశాలు ఇచ్చారు. కార్పొరేటర్ రాజేశ్వరి ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ పథకాలు మంజూరు చేసేందుకు మేయర్ ధరణి మధుకర్ ప్రైవేటు అనుచరులతో లంచాలు తీసుకుంటారని ఆరోపించడంతో కార్పొరేటర్ సాయిని స్రవంతి జోక్యం చేసుకొని కార్పొరేటర్ చేతిలో ఉన్న మైక్ లాక్కునే ప్రయత్నం చేయగా ఇరువురు వ్యక్తిగత ఘర్షణలకు దిగారు. ఇరువురు మహిళా కార్పొరేటర్లు సభ నియమ నిబంధనలు పాటించలేదని ఏకవాక్యంతో సంబంధించిన మాటలకు మేయర్ వారికి షోకాస్ నోటీ సైతం జారీ చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ 60 డివిజన్లో ప్రతి ఒక్కరికి నిధులను సమానంగా కేటాయించడం జరిగిందని. అన్నారు